18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 06 ఏప్రిల్ 2025 | పేజీలు 15

# ఆదర్శప్రాయుడు డా.బాబు జగ్జీవన్ రాం

### ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు డా.బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ లో ఉన్న డిపిఆర్సి సమావేశ మందిరంలో స్వర్గీయ డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి మహోత్సవములను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు. ముందుగా డా.బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా.బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎన్నో రకాలుగా సేవలు

మిగతా 2లో



- స్థలం మున్సిపాలిటీదే అపార్ట్మెంట్ ప్లాట్లు ?
- మాజీ ప్రజా ప్రతినిధికి, బిల్డర్ కు సగం సగం

# అదిరిందయ్యా.. దరి వాటే 'డీల్'

అదిరిందయ్యో.దరి. అపార్ట్మెంట్ బిల్డర్‌ది. వాట్ ఏ డీల్. అడ్డదిడ్డంగా అక్రమ సంపాదనతో రూ. కోట్లకు పడగలెత్తాలంటే అలా చేయాలా. మీకు అది తప్పు అనిపించడం లేదా. స్థానికంగా ఉన్న ప్రజలు ఏమనుకుంటున్నారన్న ఇసుమంతైన ఆలోచన లేదా. ఏంటిది ఇంత మోసమా అందుకు సంబంధిత అధికారులు చేయూతనందించారా మొత్తానికి అందరూ కలిసి ప్రజలకు ఉపయోగ పడాల్సిన ఆ స్థలాన్ని కాజేసి నమ్మించి అప్పటి ప్రభుత్వానికే నడ్డి విరిచారా అవును మీరు వింటుంది. అక్షర సత్యం.

- తప్పుడు పనికి చేయూతనం దించి చిక్కుల్లో నగరపాలక ప్లానింగ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు
- చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు, గమ్మత్తులో విజిలెన్స్' ఏసీబీ
- ఆ ఒక్కటి టచ్ చేస్తే...! మరో 8 అపార్ట్మెంట్ లు అలా అలా వెలుగులోకి?

అనంతపురం, మేజర్ న్యూస్ (నెట్వర్క్)

పేజీ 3

### అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన ఆ వివరాలను ఒక్కసారి పరిశీలిస్తే...

అప్పట్లో ఆయన అధికారం అండగా లేని జీవోలను తెప్పించి కొన్ని లీజుల పేరుతో ( పైసా పన్ను కూడా చెల్లించకుండానే) మరికొన్ని గమ్మత్తుగానే రూ. కోట్లు విలువైన అనంత నగరపాలకలోని ప్రభుత్వ స్థలాలను నీకు సగం నాకు సగం 50:50 డీల్‌తో ఎంచక్కా సతీమణి పేరు మీద ఆ అపార్ట్మెంట్లో సగం ప్లాట్లు అప్పటి సబ్ రిజిస్ట్రార్‌ను ఇంటికి పిలిపించుకొని అలా చేయించుకున్నాడు. ఆ వాటికి బ్యాంకు రుణాలు తెప్పించుకునేందుకు అడ్డదిడ్డంగా ప్లానింగ్ అధికారుల చేత అపార్ట్మెంట్ కు



### సమాజంలో సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు డా.బాబు జగ్జీవన్ రాం

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

**నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డా.బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందడుగు వేయలని, ఆయన సేవలను మనం దరం గుర్తుంచుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా పోరాడిన శనివారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో చర్చి ఎదురుగా ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లాలో పెద్ద ఎత్తున ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. జాతీయ నాయకులైన బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని గుర్తు చేసుకోవడానికి, భావితరాలకి వారి ఆలోచనలను పంచడానికి కృషి చేయాలన్నారు. డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని తరించి చూస్తే స్వాతంత్ర్య పోరాటం లో కలకత్తాలో జరిగిన కార్మికుల ర్యాలీలో మొట్టమొదటిసారి యువ నాయకుడిగా రాజకీయాలలో తెరమీద ఒక వెలుగు వెలిగిన వ్యక్తి అన్నారు. ఆ తర్వాత క్విట్

మిగతా 03

# నరకమే నయం..!

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో టీచర్లకు టఫ్ టార్గెట్లు...

అడ్మిషన్లు చేయించలేక సతమతమవుతున్న ఉపాధ్యాయులు..



## బతకలేక బడిపంతులు సామెత రిపీట్...

3లో

**నరకమే నయం.. ఔను.. బతకలేక బడిపంతులు అన్న సామెత రిపీట్ కావడంతో ఇప్పుడు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అరాకొర జీతాలకు పనిచేస్తున్న ఉపాధ్యాయుల దయనీయ పరిస్థితి ఇది. ఎవరికి చెప్పుకోలేక లోలోనే మదన పడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ ఉపాధ్యాయుల దీనగాథపై "నేటి దినపత్రిక సూర్య" స్పెషల్ స్టోరీ.**

జీతాలు లేక పండగ మాసం వెలవెల...

చెప్పుకునే దిక్కు లేక.. చేసేందుకు మరో ఉపాధి దొరక్క..

### ప్రైవేట్ కార్పొరేట్ ఉపాధ్యాయుల కన్నీటిగోడు కలెక్టర్ అయినా తీర్చేనా..?

లేబర్ చట్టానికి యథేచ్ఛగా తూట్లు..

అడ్మిషన్లు చెయ్యని కారణంగా వేతనాలు పెండింగ్...

### కలెక్టర్ సార్ ఉదాసీనత ఒద్దు.. కనికరం చూపండి ప్లీజ్...

అనంతపురం విద్య, మేజర్ న్యూస్

గతంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పి ఆర్ ఓ వ్యవస్థ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసుకునేవి. విద్యా సంవత్సరం గడవకముందే ఆయా పీఆర్వోలు కమిషన్ల కోసం కాళ్లు అరిగేలా తిరుగుతూ ప్రవేశాలు చేయించేవారు. ఆ తర్వాత సీన్ మారిపోయింది. పిఆర్ఓల ద్వారా అడ్మిషన్లు చేయించాల్సి వస్తే వారికి కమిషన్లు ఇయ్యాల్సి ఉంటుంది. అదే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టార్గెట్‌లు ఇస్తే ఎలా ఉంటుందన్న దిక్కుమాలిన ఐడియా ధన దాహం పట్టిన దయ్యం లాంటి యాజమాన్యాలకు వచ్చింది. అంతే ఇంకేముంది. తరగతి గదుల్లో పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు మిట్ట మధ్యాహ్నం ఎర్రటి సూర్యుడు ప్రచండుడు అవుతున్న సమయంలో





## జేఎన్టీయూలో ఘనంగా డాక్టర్ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన విసి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిపాలన భవనం లో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, ఓ ఎస్ డి ఆచార్య దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణ య్య జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొని యాడారు. కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా ఆయన పని చేశారని.. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆచార్య చెన్నారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య సత్యనారాయణ, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య సురేష్ బాబు, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య సుజాత, ఆచార్య కిరణ్మయి, ఆచార్య వి.బి. చిత్ర, ఆచార్య శోభా బిందు, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ జే. శ్రీనివాసులు, డాక్టర్ శంకర్ శేఖర్ రాజు, ఓటిపిఆర్ఐ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపీనాథ్, వీసీ పి.ఎ.లు నూర్ మహమ్మద్, శ్రీవాసులు , రిజిస్ట్రార్ పి.ఏ. అబ్బాస్ అలీ, భోధన, భోధనేతర సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు కళాశాలలో భోధన, హెచ్ఓడిలు, బోధనేతర సిబ్బంది అవుట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి నూతన రథోత్సవంకు విరాళం



డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : మండలంలోని హెస గుడ్డం గ్రామంలో ఆంజనేయస్వామి నూతన రథోత్సవంకు తన వంతు సహాయ సహకారంగా గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, మండల యూత్ అధ్యక్షుడు హెచ్ కే. హనుమంత్ రెడ్డి రూ. 77000 గ్రామ పెద్దలకు ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డిని గ్రామస్తులు సన్మానించి అభినందించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఉండే దేవాలయాలకు నిత్యం తన వంతు సహకారంగా అభివృద్ధి దిశగా అందరికీ సహకారంగా నిలుస్తున్న హెచ్.కె.హనుమంత్ రెడ్డిని సహకారం మరువలేదన్నారు. ఇలాంటి నాయకుడు మా గ్రామంలో పుట్టడం గర్వకారణం అన్నారు. పార్టీలు కతీతంగా నిస్వార్థంగా పనిచేస్తున్న హెచ్ కే హనుమంత్ రెడ్డి దాతృత్వం ఎనలేనిదన్నారు. కురుబ సామాజిక వర్గానికి చెందిన హనుమంత్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలకు ముందుండి తానే నడిపిస్తున్నాడు అన్నదాంట్లో సందేహం ఏమీ లేదు. ఆయన నిస్వార్థ సేవకుడిగా పనిచేస్తున్నారు. మండలంలో పలువురికి దాతృత్వం చాటుకుంటున్నారు. ఈనేపథ్యంలో గ్రామస్తులు,ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## కనేకల్లులో భరతనాట్యం కూచిపూడి శిక్షణ



కనేకల్లు, మేజర్ న్యూస్ : నేటి కంప్యూటర్ కాలంలో యువత గజిబిజి పాటలతో వెక్కిలి నృత్యాలు చేస్తూ యువత పక్క ద్రోవపడుతున్న సందర్భంలో మన సంస్కృతిని సంప్రదాయమైన భారత నాట్యం మరియు కూచిపూడి నృత్యాలు చిన్న పిల్లలకు ఈ విద్యను అందిస్తున్నామని మాస్టర్ మహేష్ తెలిపారు. ఈ సంప్రదాయ నృత్యాలను చిన్న పిల్లలకు నేర్పించడానికి రాయదుర్గం మాస్టర్ మహేష్ మాట్లాడుతూ తను తిరుపతిలో సీసీ కోర్సు చేశానని ఎస్వీ మ్యూజిక్ కాలేజీలో భరతనాట్యం కూచిపూడి నేర్చుకున్నాను అని తెలిపారు. ఈ వేసవి కాలంలో సెలవుల సందర్భంగా చిన్న పిల్లలకు హిందూ సంప్రదాయ బద్ధమైన ఈ క్లాసులను నిర్వహిస్తున్నామని మన సనాతన ధర్మంలోని మన ధర్మానికి సంబంధించిన ఈ నాట్యాలను పిల్లలకు నేర్పుతున్నానని ప్రతిరోజు కనేకల్ పట్టణంలో మధ్యాహ్నం పూట శ్రీ సిద్ధప దేవాలయం, నందు అలాగే సాయంత్రం శ్రీ సీతారాముల దేవాలయం నందు స్వల్ప సంభావనతో చిన్న పిల్లలకు ఈ భరతనాట్యం కూచిపూడి నేర్పిస్తున్నానని తెలిపారు.

## ఆదర్శప్రాయుడు డా.బాబు జగ్జీవన్ రామ్

» మొదటి పేజీ తరువాయి

అందించి మనందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన ప్రభుత్వంలో ఎన్నో ఏళ్ళు మంత్రిగా పనిచేశారని, చిరకాలం దేశ సేవలో ఉన్నా రని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నా రు. బడుగు బలహీన వర్గాలకు ఎంతో సేవ చేశార న్నారు. డా.బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య ఉద్యమం ముందు నుంచి మొదలుకొని ఎమర్జెన్సీ, బంగ్లాదేశ్ యుద్ధం లాంటి అన్ని ముఖ్యమైన వాటిల్లో ఆయన పేరు కనిపిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను వింటామని, క్షేత్రస్థాయి నుంచి ఆయా సంఘాల సభ్యులు సమస్యలను తమకు తెలియజేస్తున్నారని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ ను నిర్వహిస్తామన్నారు. జిల్లాలో 89 శాతం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సమస్యలు పరిష్కారం అయ్యాయని, పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలో మన జిల్లా 6వ స్థానంలో ఉందన్నారు. కొన్ని సమస్యలు చాలా ఏళ్లుగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, రాబోయే రోజుల్లో స్వయంగా సమస్యలున్న వారి ఇంటికి వెళ్లి వాటిని పరిష్కారం చేస్తామన్నారు. క్షేత్రస్థాయి లో జెసి, ఆర్డీవోలు, తహసిల్దార్లకు ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ ను పరిష్కరించడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలియజేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా స్మశాన వాటికలు అవసరమైతే తెలియజేయాలని, వాటిని ఏర్పాటు చేసేలా చూస్తామ న్నారు. జిల్లాలో ఎలాంటి పెండింగ్ లేకుండా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో నిర్వహిస్తున్నామని, అక్కడ పోలీస్ శాఖ తరపున కూడా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. "అనంత ఆణిముత్యాలు" కార్యక్రమం కింద ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, చదువులో నైపుణ్యం నుండి ఆర్థిక సహాయం కావాల్సిన వారి వివరాలు గుర్తించి తెలియజేయాలని, వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. జిల్లాలో సమస్యల పరిష్కారానికి అధికారులు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.అనంతరం "అనంత ఆణిముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ కింద మొదటి సంవత్సరం హార్టికల్చర్ చదువుతున్న విద్యార్థిని ఏ.విజయలక్ష్మికి 25 వేల రూపాయలు, బ్యాంకు పరీక్షల కోచింగ్ కోసం విద్యార్థి డిఎన్.తరుణ్ కి రూ. 10 వేలు, డిగ్రీ (బియస్సి) కాలేజ్ రెండేళ్ల ఫీజుకు సంబంధించి విద్యార్థిని డి.అనుషకు రూ.10 వేలు, బీబీఏ కాలేజ్ రెండేళ్ల ఫీజుకు సంబంధించి విద్యార్థి బి.రాజాబాబుకు రూ.25 వేలు, సివిల్స్ కోచింగ్ కింద హాస్టల్ ఫీజు కు సంబంధించి విద్యార్థిని డిఆర్.గౌతమికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, ఈశ్వరయ్య, డివిఎంసి మెంబర్లు బిసిఆర్ దాస్, యల్లన్న, ఎంఎండి ఇమామ్, వివిధ దళిత సంఘాల నాయకులు నారాయణ స్వామి, డి.కృష్ణమూర్తి, దాసరి ఆదినారాయణ, ఎం.ఓబులేసు, కేబి.మధు మాదిగ, సాకే శంకర్, సాకే చిరంజీవి, ఆర్డీఓ కేశవ నాయుడు, ఎస్డీసి ఆనంద్, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్ర రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటీడబ్ల్యుఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, తహసీల్దార్ హరికుమార్, ఆయా సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు డా. బాబు జగ్జీవన్ రామ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు డా బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయుడని జై భీమ్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, అధ్యక్షులు లేపాక్షి అన్నారు. జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని గడియార స్తంభం వద్ద స్వర్గీయ డా బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన సంఘం ప్రతినిధులు అక్కడ ఉన్న డా. బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు తమన్న, అధ్యక్షులు లేపాక్షి మాట్లాడుతూ డా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించారని కొనియాడారు. జగ్జీవన్ రావ్ ఎన్నో ఏళ్ళు మంత్రిగా పనిచేశారని, చిరకాలం దేశ సేవలో ఉన్నారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. డా బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర ఉద్యమం తొలినుంచి మొదలుకొని ఎమర్జెన్సీ, బంగ్లాదేశ్ యుద్ధంలాంటి అన్ని ముఖ్యమైన వాటిల్లో ఆయన పేరు కనిపిస్తోందన్నారు. మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు మనందరం కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం ఉపాధ్యక్షులు సోమశేఖర్, కార్యదర్శి రాజేష్, కమిటీ సభ్యులు మోహన్, సూర్యనారాయణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు డైరెక్టర్ కుబేర్‌యాదవ్‌కు ఘన సన్మానం



కుందుర్పి, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా కుబేర్ యాదవ్ ను పలువురు టిడిపి నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ కేంద్రంలోని కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ లో నూతన పాలకమండలి ఏర్పాటులో భాగంగా శెట్టూర్ మండలానికి చెందిన కుబేర్ యాదవ్ ను డైరెక్టర్ పదవి వరించింది. పలువురు మండల టిడిపి నాయకులు కుబేర్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ కుబేరయాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మార్కెట్ యాడ్ డైరెక్టర్గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఇందుకు ప్రధాన కార్యకర్తలులేనా మా అన్న కళ్యాణదుర్గం శాసనసభ్యులు అలిమి నేని సురేంద్రబాబు, దేవినేని ధర్మతేజ, అవినాష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ నాపై ఎంతో నమ్మకంతో అప్పచెప్పిన బాధ్యతలను స్థానిక నాయకులను, కార్యకర్తలను బాధ్యతగా పనిచేసే పార్టీని అభివృద్ధి, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, ఎలాంటి అవినీతికి పాల్పడకుండా, పార్టీ అభివృద్ధి నా బాధ్యతగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బోయ జయరాం, ఎస్ఎంసి చైర్మన్ యాటకల్లు, క్రిష్ణమూర్తి, కుమార్, ఎర్రిస్వామి, నరసింహ, ఎం హెచ్ రాయుడు, బెస్త ఆంజనేయులు, పల్లక్కి, వెంకటరమణ, లింగారెడ్డి, చిత్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో డ్రైవర్ మృతి..

**నివాళులర్పించిన టిడిపి నాయకులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో డ్రైవర్ బోయ పెన్నప్ప (70) గుండెపోటుతో శనివారం ఉదయం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచరాముడు పూలమాలవేసి నివాళులర్పించారు. మృతి చెందిన పెన్నప్ప తెలుగుదేశం పార్టీకి వీర అభిమాని అని తెలిపారు.

## బేతాని బాప్టిస్ట్ పాస్టర్ అసోసియేషన్ ఎన్నిక



కనేకల్లు, మేజర్ న్యూస్ : రాయదుర్గం తాలూకా బేతని బాప్టిస్ట్ ఫాస్టర్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గం కణేకల్లు క్రాస్ లోని బేతని బాప్టిస్ట్ చర్చిలో ఫాస్టర్ల శనివారం ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఫాస్టర్లు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. రాయదుర్గం తాలుకా బేతని బాప్టిస్ట్ ఫాస్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులుగా రెవరెండ్ డాక్టర్ అనంతకుమార్, ఉపాధ్యక్షులుగా ఎస్.ఆదం, కోశాధికారిగా ఎం.బసవరాజు, కార్యదర్శిగా వి.థామస్, సహాయ కార్యదర్శిగా హెచ్.రవిలు ఎన్నికయ్యారు. సభ్యులుగా అజర్య, ఎం.ఓబన్న, హెచ్.ఇసాక్, జేమ్స్ ఎన్నికయ్యారు. ఈ కమిటీతోపాటు వివిధ మండలాలకు ఇన్చార్జ్ ను నియమించారు. బేతని బాప్టిస్ట్ అసోషియేషన్ కణేకల్లు మండల ఇన్చార్జ్ గా వి.థామస్, రాయదుర్గం ఇన్చార్జ్ ఎం.బసవరాజు, బొమ్మనహాళ్ ఇన్చార్జ్ గా ఎస్.ఆదం, ఉరవకొండ, బెలుగుప్ప మండలాల ఇన్చార్జ్ గా ధనరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నలుగురికి ఆదర్శం ఈ విద్యార్థులు

**తాగునీటి కొళాయిట్యాంక్ వద్ద శుభ్రం చేసిన విలువలబడి విద్యార్థులు**



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో తాగునీటి అందించవలసిన శ్రీరామ్ రెడ్డి పథకం తాగునీటి ట్యాంక్ పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా తయారయింది. దినపత్రిక ద్వారా విషయాన్ని గుర్తించిన బండమీదపలి విలువలబడి ఉపాధ్యాయురాలు సౌమ్య ఆధ్వర్యంలో విలువలబడి విద్యార్థులు తాగునీటి ట్యాంక్ చుట్టూ పేరుకుపోయిన అపరిశుభ్రత తొలగించి నలుగురికి ఆదర్శంగా నిలిచారు. మనతోపాటు మనపరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విలవలబడిలో నేర్పిన అంశాలతో విద్యార్థులు పరిసర ప్రాంతాలలో శుభ్రపరిచామన్నారు. ఈ కార్యక్రమంలో విలువలబడి ఉపాధ్యాయురాలు సౌమ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజంలో సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు డా.బాబు జగ్జీవన్ రామ్

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇండియా ఉద్యమంలో సైమన్ గో బ్యాక్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని జాతీయ నాయకుల దృష్టిని ఆకర్షించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. రాజకీయాలలో స్వాతంత్ర్యం అనంతరం తొలి క్యాబినెట్ నుంచి రాజకీయాలలో ఉన్నంతకాలం మంత్రిగా పనిచేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. రాజకీయాలలోకి రాకముందే అస్పృశ్యతను నివారించడానికి ఒక ఫోరంను ఏర్పాటు చేసి తద్వారా సమానత్వం కోసం, దేవాలయాలలోనూ, తాగునీటి బావుల దగ్గర సమానత్వం కోసం పోరాటం జరిపిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని చెప్పారు. అలాంటి మహనీయుల సేవలను గుర్తు చేసుకోవాల్సిన తరణమిదన్నారు. ఆయన రాజకీయాలలో ఎమర్జెన్సీ పెట్టిన తర్వాత డెమోక్రసీ కోసం తన గళాన్ని వినిపించిన వ్యక్తి అని, గట్టిగా డెమోక్రసీ విధానాన్ని వ్యతిరేకించారని, నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు కట్టుబడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన సేవలను మనమందరం గుర్తుంచుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ డా.బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో, ఆదర్శంతో వివిధ ప్రభుత్వ పథకాల



అమలులో అనంతపురం జిల్లా ముందంజలో ఉందని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ నుంచి అన్ని పథకాలు యాక్టివేట్ అయ్యాయని, వివిధ సంక్షేమ పథకాల కింద రుణాలు కూడా మంజూరు అయ్యాయని, రాబోయే మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా రుణాలను గ్రౌండింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాల్లో ఎస్సీ, ఎస్టీలు, బలహీన వర్గాలకు మేలు చేసే దాంట్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అదిరిందయ్యా.. దరి.. వాటే "డీల్"

▸▸ మొదటి పేజీ తరువాయి

అనుమతులు, అడ్డదిడ్డమైన అపార్ట్మెంట్ కు రెవెన్యూ వారి చేత ఆస్తిపన్ను విధింపు డోర్ నెంబర్ కేటాయింపు ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఆ ఒక్క అపార్ట్మెంట్ టచ్ చేస్తే అది ఎక్కడో కాదు మన మారుతి నగర్ మొదటి క్రాస్ ఎక్స్టెన్షన్‌లో అలా కనిపిస్తుంది ఆ అపార్ట్మెంట్ చిత్రాన్ని, లోతైన సమాచారాన్ని కూడా మా "మేజర్ న్యూస్ నెట్వర్క్" బృందం విశ్వసనీయ సన్నిహితుల ద్వారా సేకరించిం ది. అక్కడ ఆ ప్రదేశంలో కనిపిస్తున్న అపార్ట్మెంట్ స్థలం పక్కాగా నగరపాలక సంస్థకు చెందినదే. ఆ స్థలాన్ని ఓ మాజీ ప్రజా ప్రతినిధి, ఓ బిల్డర్ తో చేతులు కలిపి, ఇక్కడ ఆ ప్రజా ప్రతినిధికి ఎలాంటి నష్టం లేదు. కేవలం ఆయన అధికారాన్ని అడ్డం పెడితే బిల్డర్ అలా అలా చకచకా అన్ని పనులు కానిచ్చేసాడనీ తెలిసింది. ఎవరైనా నిజాయితీ అధికారులు టచ్ చేస్తే మాత్రం ఇక్కడ పూర్తిగా నష్టపోయేది మాత్రం బిల్డరే అన్నది ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. అది ఎలా అంటే ఈ అపార్ట్మెంట్లోని ప్లాట్లను ఎప్పుడు డబ్బులు ఖర్చుకు కావాలనుకుంటే అప్పుడు ఒక్కొక్కటిగా అమాయకులకు విక్రయిస్తూ ఆ మాజీ ప్రజా ప్రతినిధి ఆ బిల్డర్ సొమ్ము చేసుకుంటున్నారని తెలిసింది. అది కూడా సగం సగం 50: 50%. ఈ విషయాన్ని ఇటీవలే "మేజర్ న్యూస్" అందిన ఆ కొంత సమాచారాన్ని వాట్సప్ ద్వారా సంబంధిత శాఖల కొందరు అధికారులకు తెలియజేయడంతో అది ప్రభుత్వ స్థలమేనని చెప్పక తప్పలేదట.

### ఈ ఒక్కటి టచ్ చేస్తే మరికొన్ని వెలుగులోకి...

అవును మీరు వింటుంది నిజమే. మారుతి నగర్ లోని ప్రభుత్వ స్థలంలో ఏర్పాటైన ఆ ఒక్క అపార్ట్మెంట్ ను టచ్ చేస్తే ఆ కా..'పాలకుడు అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా అనంతనగరంలోని విలువైన స్థలాలను కనిపించకుండా చేశాడని, వాటన్నింటినీ వెలుగులోకి తేవాలంటే మొదట ఈ అపార్ట్మెంట్ ను ఎవరైనా నిజాయితీ ఉన్నతాధికారులు విజిలెన్స్, ఏసీబీ టచ్ చేస్తే అన్నీవెలుగులోకి ఒక్కొక్కటిగా వస్తాయని తెలిసింది. ఈ అపార్ట్మెంట్ కు సంబంధించిన మరింత సమాచారాన్ని, ఇలా మరికొన్ని అపార్ట్మెంట్లు నిర్మించి అనంతనగరంలో రూ. కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను కనుమరుగు చేసిన నేతల ఉదంతాలను "మేజర్ న్యూస్" ఎంతో సాహసోపేతంగా వెలుగులోకి తెస్తుందని తెలియజేస్తున్నాము.

## నరకమే నయం..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

సమీప కాలనీల్లో తిరుగుతూ కనిపిస్తున్నారు. ఆ విద్యా సంస్థ, ఈ విద్యా సంస్థ అంటూ ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ మాటకొస్తే రమారమి అన్నిటిని ఒకేగాటికి కట్టాల్సిందే. అన్ని విద్యాసంస్థలు ఇదే ధోరణి. ఒక్కో టీచర్ తప్పకుండా వారానికి నాలుగు అడ్మిషన్లు చేయాల్సిందే. ఇక రెసిడెన్సి బ్రాంచ్ లు ఉన్న విద్యా సంస్థల పరిస్థితి మరోలా ఉంటుంది. తప్పకుండా నాలుగులో రెండు రెసిడెన్సి అడ్మిషన్లు చేయాలని హుకుం జారీ చేస్తున్నారు. మీరు చేస్తారా..

మీ స్టూడెంట్స్ పేరెంట్స్ ద్వారా చేయిస్తారా..? బంధువులకే చెబుతారో.. స్నేహితులనే బ్రతిమాలుతారో.. మాకు తెలియదు. టార్గెట్‌లు పూర్తి చేసిన వారికే వేతనాలు అంటూ మెలికపెట్టడంతో ఉపాధ్యాయులు లబోదిబోమంటున్నారు. పండగ మాసం మార్చి నెలలోనే కొందరికి వేతనాలు పెండింగ్లో ఉంచగా. తాజాగా ఏప్రిల్ లో రమారమి అత్యధిక ఉపాధ్యాయుల వేతనాలు కూడా హోల్డ్ లోనే ఉంచినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. పండగ మాసం జీతాలు లేక కుటుంబ సభ్యులతో సంతోషంగా కూడా గడపలేని దుస్థితి ఉపాధ్యాయులది.

### చెప్పుకొనే దిక్కు లేక.. చేసేందుకు మరో ఉపాధి దొరక్క..

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అడ్మిషన్ల పేరిట ఇస్తున్న టార్గెట్లను చేరుకోలేక అనేకమంది ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అడ్మిషన్లు చేయలేకపోతున్నాము మహాప్రభో అంటూ వేడుకుంటున్న దయ, కనికరం లేని దిక్కుమాలిన యాజమాన్యాలు ఆ మాటకొస్తే వ్యాపారవర్గాలు వినే పరిస్థితుల్లో లేవు. ఎవరికి చెప్పుకోవాలో దిక్కు తెలియని పరిస్థితి ఉపాధ్యాయులది. కరవు జిల్లా లాంటి అనంతలో చేసేందుకు మరో ఉపాధి దొరక్క.. కనిపించిన వారందరినీ అడ్మిషన్లు చేయించండి అంటూ ప్రైవేట్ అయ్యవార్లు టీచరమ్మలు వేడుకుంటున్న దయనీయ దృశ్యాలు కళ్ళు చెమర్చేల చేస్తున్నాయి.

### ప్రైవేట్ కార్పొరేట్ ఉపాధ్యాయుల కన్నీటిగోడు కలెక్టర్ అయిన తీరుస్తాడా..? ఉదాసీనత వద్దు కనికరం చూపండి ప్లీజ్..

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల టఫ్ అడ్మిషన్ల టార్గెట్లు చేరుకోలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

### వారి కన్నీటి గాథ కలెక్టరైనా తీరుస్తాడా..?

కలెక్టర్ సార్ విద్య హక్కు చట్టం పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల పట్ల ఉదాసీనత వద్దు.. ప్రైవేట్ ఉపాధ్యాయులను అడ్మిషన్ల కోసం వేధించినా.. లేబర్ చట్టానికి వ్యతిరేకంగా వేతనాలు హోల్డ్ లో పెట్టినా.. చర్యలు తప్పవని యాజమాన్యాలకు హెచ్చరిక రూపంలో ప్రైవేట్ కార్పొరేట్ ఉపాధ్యాయుల పట్ల కనికరం చూపండి ప్లీజ్. ఈజిట్ పాజిబుల్..!!?

## విద్యుత్ శాఖ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



అనంతపురం మేజర్ న్యూస్ : నగరంలోని విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి 118 వ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఈ రమేష్ ఏవో రాజశేఖర్ ఈ రామకృష్ణ ఏవో గంగన్న మల్లికార్జున గోపాల్ ఉదయ్ కుమార్ జనార్ధన్ నారాయణస్వామి ఎస్సీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ధర్మ చలివేంద్రం ప్రారంభం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి సన్నిధిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం ధర్మ చలివేంద్రంను ప్రారంభించడం జరిగింది. శ్రీ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులతో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సేవ స్ఫూర్తితో గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠ సహకారంతో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో కసాపురం ఎస్సై వెంకటస్వామి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారి చేతుల మీదుగా ధర్మ చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా భక్తాదులకు, పర్యాటకులకు మజ్జిగ పంపిణీ కార్యనిర్వాకులు కసాపురం ఎస్ఐ చేతుల మీదుగా అందజేశారు.



## హోరాహోరీగా రాతిదూలం లాగుడు పోటీలు

గుత్తి, మేజర్ న్యూస్ : గుత్తి మండలంలోని శ్రీపురం గ్రామంలో శివారులో శనివారం నిర్వహించిన రాతి దూలం లాగుడు పోటీలు హోరాహోరీగా జరిగాయి. శ్రీ రామనవమి పండుగా సందర్భంగా ముందుగా గ్రామ సర్పంచ్ లింగమయ్య, గ్రామ నాయకులు అద్వర్యంలో ఎద్దుల రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. సర్పంచ్ లింగమయ్య నాయకుల అహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ విచ్చేశారు. అయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ టెంకాయి కొట్టి లాగుడు పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తేలుగు పండుగ పర్వదినం ఈ లాంటి పోటీలు నిర్వహించడం మన తెలుగు సంస్కృతిని గుర్తు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీల్లో 13 జతలు పాల్గొనగా కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి చెందిన మస్తాన్ యాధవ్ మెదటి బహుమతి, బొమ్మనహాల్ మండలం గొవిందావాడ కు చెందిన గురుస్వామి రెండవ బహుమతి, బొమ్మనహాల్ మండలం లింగాధల్ గ్రామానికి చెందిన ఎర్రిస్వామి మూడవ బహుమతి, భువనేశ్వర్ నాల్గవ బహుమతి, గుత్తి మండలం శ్రీ పురం గ్రామానికి చెందిన మెహన్ బాబు ఐదవ బహుమతిని గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యుక్షుడు యంకే చౌదరి, టిడిపి నాయకులు చికెన్ శీనా లక్షణ్ రావు, రమేష్, లింగాతో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు శ్రీ రామనవమి పర్వదిన శుభాకాంక్షలు

### శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గం యావన్మంది ప్రజానీకానికి శాసనమండలి ప్రి విలేజ్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుపుకునే అచ్చమైన పండుగ శ్రీరామనవమి అని, రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు వాకిళ్లన్నీ పండుగ శోభాయమానంతో కళకళలాడుతూ, అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను చేకూర్చాలని ఆకాంక్షించారు. బంధువులు, మిత్రులు, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి, వారు ఆనందంగా తమ జీవితాలను గడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. లోక కళ్యాణం కోసం భగవంతుడు శ్రీరాముని రూపంలో మానవజన్మ పొందారని, యావత్తు మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయమని, ఆయన తల్లిదండ్రుల పట్ల, సోదరుల పట్ల, భార్య పట్ల చూపించిన గౌరవము, అభిమానము ప్రస్తుత కుటుంబ వ్యవస్థకు ఆదర్శనీయమని గుర్తు చేశారు. రామ రాజ్యం లో ప్రజల పట్ల తాను చూపిన ప్రేమాభిమానాలు రాజు అంటే రాముడిలా ఉండాలి అనే అంతగా పరిడవిల్లిందని, ఆయన ఆశీస్సులు యావత్తు మానవాళికి ఎల్లవేళలా తోడుండాలని కోరుతూ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి మరో సారి ప్రతి ఒక్కరికి శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సమాచార చట్టంపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణం మొలకాల్మూరు రోడ్డులో సర్వే నెంబర్ 516-2లోని ప్రభుత్వ భూమి వివరాల గురించి సమాచార చట్టం అడిగితే రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని పట్టణంలోని కొట ఏరియాలో ఉన్న దొమ్మర రామకృష్ణ శనివారం తెలిపారు. సంబంధిత భూమి అన్యాక్రాంతం కాకుండా ఏళ్ల తరబడి పేదల ఇంటి స్థలాలకోసం పోరాటం చేస్తుంటే, అధికారులు మాత్రం రూ.5 లక్షలు లంచం తీసుకుని ఓ వ్యక్తికి పట్టాచేసి ఇచ్చినట్లు మా వద్ద సమాచారం ఉందన్నారు. ఆ భూమి వివరాలపై వాస్తవాలు వెలికి తీసే క్రమంలో సమాచార చట్టం ద్వారా కోరితే తప్పుల తడకగా సమాచారం ఇవ్వడంలో ఆంతర్యమేమిటో అధికారులకే ఎరుక అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు సమాచార చట్టం హక్కునే ఆపహాస్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలా అయితే మానవ హక్కుల కమీషన్ కు పిర్యాదు చేస్తామని ఆయన అన్నారు.

## బెలుగుప్ప మండలంలో శ్రీ రామనవమి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి, బూదిగుమ్మ, రమనేపల్లి, దుద్దేకుంట, తగ్గుపర్తి, గుండ్లపల్లి, బెలుగుప్ప గ్రామాలలో ఆదివారం ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సీతారామ కళ్యాణ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని ఇప్పటికే సీతారాముల దేవస్థానాలు ముస్తాబు అయ్యాయి. ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తెలిపారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించిన కూటమి నాయకులు




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బండారు ఆనంద్ మరియు కూటమి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శనివారం గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణ టీడీపీ అధ్యక్షులు బండారు ఆనంద్ ఆధ్వర్యంలో కూటమి కుటుంబ సభ్యులతో కలిసి స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ప్రధాని అయిన డా బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని ట్రావెలర్స్ బంగళా నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లింల హక్కులను హరించేందుకే.. వక్ఫ్ బిల్లు తీసుకొచ్చారు

**వక్ఫ్ బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలని వైకాపా మైనార్టీ విభాగం డిమాండ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తుల నిర్వహణను సమర్థంగా, పారదర్శంగా కొనసాగించ డానికి వక్ఫ్ (సవరణ) బిల్లు తీసుకొచ్చామని దేశవ్యాప్తంగా ముస్లింలను తప్పుదోవ పట్టిస్తోందని, ఇలాంటి నిర్ణయం సమర్థనీయం కాదని, వక్ఫ్ బోర్డు బిల్లు తక్షణమే వెనక్కి తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు మీరం భాష, జిల్లా ఉపాధ్యక్షులు ఉస్మాన్, ఉపాధ్యక్షులు మైనుద్దీన్ (బొంబాయి సేట్) పట్టణ అధ్యక్షులు జిలాన్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వక్ఫ్ బిల్లు పై అభ్యంతరం తెలుపుతూ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మైనార్టీల హక్కులను హరించడంతో పాటు సమాజాన్ని విభజించి రాజకీయ లబ్ధి పొందాలని అధికార పార్టీ ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి బిల్లును తీసుకొచ్చినట్లు ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన లౌకిక తత్వాన్ని నీరుగార్చే విధంగా బిల్లు చేయడం సరియైన విధానం కాదని గుర్తు చేశారు. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఆర్టికల్ 14,25,26ని ఉల్లంఘిస్తోందని సూచించారు. ఈ బిల్లులోని సెక్షన్ 9,14 కింద ముస్లిమేతర వ్యక్తులను సభ్యులుగా చేర్చడం అనవసరమని, అంతిమంగా వక్ఫ్ బోర్డును బలహీన పరిచే ఉద్దేశంలో భాగమేనని ఆక్రోశించారు. బిల్లును వ్యతిరేకిస్తూ అధికార పార్టీలో ఉన్న ప్రజాప్రతినిధులందరూ వారి పదవులకు రాజీనామా చేసి తక్షణమే బయటకు రావాలని పిలుపునిచ్చారు. మైనార్టీల సంక్షేమం కోసం వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేశారని, దానిపై మరొకరు పెత్తనం చాలా ఇస్తామంటే ఊరుకునేది లేదని మైనార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ విభాగం నాయకులు వార్డు సభ్యులు శర్మాస్, ఎంపీటీసీ సభ్యులు వన్నూరు సాబ్, సీనియర్ నాయకులు ఆసిఫ్, దాదా పీర్,ఎం. మహమ్మద్ వలి, పాకం సర్వస్ వలి,ఎస్. ఇర్ఫాన్, బాబా ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.




# జ'మిల్ గయా'..


## ముసుగు తొలగింది.. లొసుగు తెలిసింది..!!

**ఆ సబ్ రిజిస్ట్రార్‌లను కాపాడుతున్న షాడో అధికారి...**

**ఎవరు ఏ తప్పు చేసినా.. వెనకేసుకొస్తున్న వైనం...**

**సికేపల్లి రిజిస్ట్రార్ నాయక్‌కు ఆపద్బాంధవుడు...**

**సికేపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నేటికీ వైసీపీ రెడ్లదే హవా**



**అనంతపురం మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా రిజిస్ట్రేషన్ శాఖలో ఇంతకాలం వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ లను కాపాడుతున్న ఆ షాడో అధికారి జ "మిల్ గయా". దాదాపు పదిమంది సబ్ రిజిస్ట్రార్ లకు అండగా నిలుస్తున్నారు. వారు ఏ తప్పు చేసినా సరే.. షాడో అధికారిగా ఇంతకాలం కప్పిపుచ్చుతున్న ఆ ఉన్నతాధికారి ముసుగు తొలగిపోయింది. లొసుగు "నేటి దినపత్రిక సూర్య"కు తెలిసిపోయింది. ఎవరు ఏ తప్పు చేసినా.. ఆ తప్పుకో రేటు కడుతూ వారిని కాపాడుతూ వస్తున్నాడు. ఆ మిగిలిన సబ్ రిజిస్ట్రార్ ల విషయాన్ని మరో కథనంలో పరిశీలిద్దాం. ప్రస్తుతానికి సబ్ రిజిస్ట్రార్ శాఖలో

## సికేపల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వైసిపి నేతలదే హవా..

రాష్ట్రంలోనే సున్నితమైన రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికీ వైసీపీ నాయకులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శాసిస్తున్నారు. ఆ రెడ్లకు ఈ నాయక్ జి హుజూర్ అంటున్నంతకాలం కూటమినేతల పనులు కూడా ఇక్కడ జరగవన్నది నిష్ఠూర సత్యం. ఎందుకు సబ్ రిజిస్ట్రార్ఈ విధంగా వ్యవహరి స్తున్నారని విచారణ చేయగా.. వైసిపి అధికారం లో ఉన్న సమయంలో మంత్రిగా ఉన్న తాజా మాజీ మంత్రి అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలిసింది. ఏదేమైనా.. రాప్తాడు నియోజకవర్గంలోని సికేపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇప్పటికీ వైసీపీ నేతల హవా నే కొనసాగడం పట్ల కూటమి నేతలు సైతం విసుగు చెందుతున్నారు. అయినప్పటికీ ఇక్కడికి సబ్ రిజిస్ట్రార్ నాయక్ మాత్రం వైసిపి రెడ్లకే పనులు చేసి పెడుతుండడం కొసమెరుపు.

హాట్ టాపిక్ అయిన చెన్నే కొత్తపల్లి సబ్ రిజిస్ట్రార్ శ్రీరామ్ నాయక్ వ్యవహారాన్ని ఓసారి తెలుసుకుందాం. సి కె పల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయం పరిధిలో శ్రీరాముల నాయక్ 08 భూములను ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడంలో సిద్ధహస్తులు అన్న విషయం తెలిసిందే. అంతేకాదు సుమా.. డెఫ్‌సిట్, ఎనీ వేర్, అసైన్డ్ ల్యాండ్స్, దేవుని మాన్యాలు, గ్రామ కంఠాలు చేయడంలో ఇతనిది అందవేసిన చేయి. ఇలా నిబంధనలకు విరుద్ధంగా మామూళ్ల మత్తులో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మిల్ గయా అధికారి ఆపద్బాంధవునిగా శ్రీరాములు నాయక్ ను కాపాడుతున్న కారణంగానే ఈ నాయక్ చెలరేగిపోతున్నాడని రిజిస్ట్రేషన్ కార్యాలయం వర్గాలు బాహాటంగా చెబుతున్నాయి.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నరసింహ స్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి, తదుపరి స్వామి వారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. తదనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.



## నిరుపేద బాధిత కుటుంబాలకు అండగా.. ముఖ్యమంత్రి సహాయ నిధి

**ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ రూ.75,440 చెక్కు పంపిణీ**

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ కష్టాల్లో ఉన్న నిరుపేదల మెరుగైన చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందించే ఆర్థిక సాయం వారి కుటుంబాలకు ఎంతగానో ఉపకరిస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. మండల పరిధిలోని చాబాల గ్రామానికి చెందిన బాధితుడు నక్కుల కొమ్మెకేశన్న కు అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్థిక మంత్రి కేశవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేశారు. బాధితుడు తనకు అనారోగ్య సమస్యలు రావడంతో సొంత డబ్బులు వెచ్చించి ప్రైవేట్ వైద్యం చేయించుకున్నారు. చికిత్సకు వెచ్చించిన ఖర్చును రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.75,440లు విలువైన చెక్కును బాధితునికి అందజేశారు.

చెక్కు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాబాల మాజీ సర్పంచ్ సి ఎర్రి స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు జె. లింగమూర్తి, ఎన్. మహేష్, కె. వన్నార్జన తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి కనపరచాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లిలో కల సాంఘిక సంక్షేమ శాఖ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో ముచ్చటించారు. సంక్షేమ వసతి గృహాన్ని అంతటా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. వసతి గృహంలో జరుగుతున్న పనులను 5 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.

## చర్మకారులకు అన్నం ప్యాకెట్ల పంపిణీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని ఎమ్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని కేఎస్ఆర్ పాఠశాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే రామ్ తీర్థ, జిల్లా అధ్యక్షులు నాగన్న మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ విద్యార్థి దశ నుంచే ఎన్నో ఆటుపోట్లు, వివక్ష ఎదుర్కొన్నారని, స్వాతంత్ర పోరాటంలో జైలు జీవితం కూడా అనుభవించారని తెలిపారు. రాజకీయాల్లోకి ప్రవేశించి దేశం మొదట కార్మిక మంత్రిగా పనిచేసి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు. జగ్జీవన్ రామ్ చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం నగరంలో చెప్పులు కుట్టుకునే చర్మకారులకు అన్నం ప్యాకెట్లను ఎం హెచ్ పి ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూటూరు రామాంజనేయులు, రాయలసీమ అధ్యక్షులు చియ్యేడు నారాయణస్వామి, జిల్లా అధ్యక్షులు నాగన్న, సాకే రాజప్ప, కే.ఎస్ రాము, ఎం సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, కోటంక మల్లేష్, కుల్లాయప్ప పాల్గొన్నారు.

## డిటోనేటర్లు పేలి నలుగురికి తీవ్ర గాయాలు



పామిడి, మేజర్ న్యూస్. పెద్దవడుగూరు మండలంలోని కొండపల్లి గ్రామ సమీపంలో డోలమైట్ గనిలో బ్లాస్టింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు డిటోనేటర్లు పేలి నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన శనివారం జరిగింది. ఈ ప్రమాదంలో హరికృష్ణ 38, నాగయ్య 40, కొండప్ప 50, తిరుపాల్ 38. సంవత్సరాలు అనే కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను యాడికి ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : రైతుసంఘం

పుట్లూరు,మేజర్ న్యూస్ :పుట్లూరు మండలంలోని అరకటివేముల, ఎ.కొండాపురం, కడవకల్లు, ఓబుళాపురం గ్రామాలలో అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పరామర్శించారు. అరకటివేముల గ్రామానికి చెందిన కౌలు రైతు మీసాల నాగేంద్ర కౌలుకు చేస్తున్న భూమిలో మెక్కజొన్న పంటను సాగు చేయగా అకాల వర్షానికి ఈదురు గాలులకు మెక్కజొన్న పంట దెబ్బతింది. గతంలో కూడా ఇలాగే పంట నష్టానికి గురైనా కూడా ప్రభుత్వం ఆదుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వరి,కాయగూరలు మొక్కజొన్న ,అరటి, మామిడి,బత్తాయి పండ్ల తోటలో భారీ వర్షం వల్ల పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేలు,పండ్లతోటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. అకాల వర్షం,వడగండ్ల వర్షంను ప్రత్యేక విపత్తుగా భావించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్.గోపాలకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు బి.చిన్నకృష్ణుడుయాదవ్, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి ఎం.చంద్రశేఖరయాదవ్, మండల కమిటీ సభ్యులు బి.ఓబుళారెడ్డి, రైతులు మీసాల.నాగేంద్ర,గుర్రయ్య, తిరుపతయ్య, బాల నారాయణ పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్‌రాం జీవితం అందరికీ ఆదర్శం..

### – ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :** మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు బాబు జగజ్జీవన్ రావు 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సందర్భంగా నే ఎమ్మెల్యే మాట్లాడుతూ నవతరం నాయకులు, నేటి యువత బాబు జగజ్జీవన్ రావు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. రాజకీయాలలో ఆయన చూపిన మార్గదర్శకాలు అందరికీ ఆదర్శమని, యువత అలాంటి నాయకులను ఆశయాలు కొనసాగేందుకు ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుత జయంతి వేడుకలను ఇక్కడ నిర్వహిస్తున్నామని రానున్న జయంతి వేడుకల నాటికి కదిరి పట్టణంలో ఆయన విగ్రహ ఏర్పాటు



చేయడం జరుగుతుందని తెలిపారు. విగ్రహ ఏర్పాటు చేయడం వల్ల ఆయన ఆశయాలను మనమంతా కొనసాగించేందుకు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రాజశేఖర్ బాబు, ఆనంద్, జయరాం, శేషు, చంద్రశేఖర్, ప్రేమలత, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రాం జయంతి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ పుట్టపర్తి బిజెపి జిల్లా ఆఫీసులో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం అట్టడుగు వర్గాల తరపున అలుపెరగని పోరాటం చేసిన బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించారు వారి సేవలు సదా స్ఫూర్తిదాయకం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రాజారెడ్డి జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సునీల్ వైట్ల, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్ ,



సినియర్ నాయకులు సోకే రామాంజనేయులు నారాయణ రమేష్ బాబు, నారాయణ లక్ష్మీనారాయణ నాయక్, నారాయణ స్వామి, కార్యాలయం ఇంచార్జీ భాస్కర్, విహెచ్ పి నాయకులు నాగార్జున శేట్టి, పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంనకు తరలిరండి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా ముదిరెడ్డిపల్లిలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం నందు, శ్రీ సీతా రాముల స్వామివారికి ఆలయ అర్చకులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల కళ్యాణం మహెూత్సవం వైభవంగా జరగనున్నదని ఆలయ అధ్యక్షులు పల్లా లక్ష్మి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూపురం ప్రాంత భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామ కృపకు పాత్రులై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయ అధ్యక్షులు పల్లా లక్ష్మి కుమార్, మరియు ఆలయ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గం ప్రజలందరికీ శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్మశానానికి సంబంధించిన భూమి కబ్జాపై ఫిర్యాదు



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలము యర్రగుంట గ్రామ పంచాయితీ, తిరుమలదేవరపల్లి గ్రామము నందు కొన్ని సంవత్సరా లుగా కేటాయించిన శ్మశానవాటిక స్థలమును కొంతమంది వ్యక్తులు కబ్జా చేసినందు వల్ల ప్రస్తుతము శవాలను పూడ్చుడానికి ఇబ్బందిగా ఉన్నందువల్ల సర్వేయరు ద్వారా సర్వేచేయించి శ్మశానవాటిక స్థలము నందు చెక్కుబందులు ఏర్పాటు చేయాలని పరిగి తహశీల్దారు హసీనా సుల్తానా దృష్టికి గతంలో తీసుకెళ్లారు. ముందుముందుకు అన్యాక్రాంతము అయిన భూమిని అధికారులకు తెల్పి అన్యాక్రాంతము అయిన భూమిని స్వాధీనము చేసుకొని శ్మశానవాటిక స్థలమునకు హద్దులు ఏర్పాటు చేసి గ్రామస్తులనూ ఆదుకోవాలని మంత్రి సవితమ్మకు వ్రాతపూర్వకంగా వ్రాసుకున్న అర్జీ రూపంలో గ్రామస్తులు అంతా కలిసి శనివారం ఫిర్యాదు చేశారు. ఈ భూమి కబ్జా చేసుకున్న వారిలో 8 మంది పాత్ర ఉన్నట్లు ఫిర్యాదులు తెలిపారు ఈ విషయంపై మంత్రి సావితమ్మ స్మశానానికి సంబంధించిన స్థలాన్ని పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు.

## వైసీపీ కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హిందూపురంలో స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ ను స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, కౌన్సిలర్లు మల్లికార్జున, ఆసిఫుల్లా, నాగరాజు, ముదిరెడ్డిపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, బాపూజీ నగర్ శ్రీరాములు, నరసింహులు, సూర్య మోహన్, బాబుల్లి, శ్రీరాములు, బైగ్, ఇనాయత్, బాబా, నవీన్, హరి పాల్గొన్నారు.

## 'సూర్య' కథనానికి స్పందన
## జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శుక్రవారం ఓ కానిస్టేబుల్ వైద్యుడిని బెదిరించిన సంఘటనకు సంబంధించి సమగ్ర విచారణ జరిపిస్తున్నామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బెనడిక్టా ను జరిగిన అంశానికి సంబంధించి పూర్తి నివేదికను సమర్పించమని అడిగామన్నారు. వారు అందించే నివేదిక ఆధారంగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఈ అంశానికి సంబంధించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. గతంలో కూడా ఇలాంటి సంఘటన చోటు చేసుకుందని తెలుపగా ప్రస్తుతం జరిగిన అంశానికి సంబంధించి నివేదికను కోరమని తెలిపారు.

### రైతుల సంక్షేమమే

# మా ధ్యేయం

**-మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఈ నెల 1న కాలువ కట్ట తెగిపోయి, ఆ నీరు రైతుల పంట పోలాల్లోకి వెళ్ళాయి. ఈ విషయం పై మంత్రి సవితమ్మ నీటీ పారుదల, ఇతర అధికారులకు కాలువను మరమ్మత్తు చేయాలని ఆదేశాలిచ్చారు. శనివారం మరమ్మత్తులు పూర్తి అయిన హంద్రీనీవా కాలువను మంత్రి పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతు రైతులకు ఏ కష్టం రాకుండా చూడండి అని, బలహీనంగా ఉన్న కాలువలను ముందే గుర్తించి, వాటినీ మరమ్మత్తు చేయండని ఆదేశాలిచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలీ, రైతులు వారి పంటలు సస్యాశ్యామలంగా ఉండాలనే ధృక్పధంతో సియం చంద్రబాబు పనీ చేస్తున్నారని, ఆయన కష్టంతో కృష్ణా జలాలు గొల్లపల్లికి తీసుకు రావడం, త్రాగు నీరు, సాగు నీరు లేక ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంతానికి గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించి, అటు కియా పరిశ్రమ తీసుకు వచ్చి, ఇటు కృష్ణా జలాలు అందించిన అపర భగీరథుడు చంద్రబాబు అన్నారు. సోమందేపల్లి మండల వ్యాప్తంగా 17 చెరువులు నింపామని,కొన్ని చెరువులు 75 % నిండాయని, మరో రెండు చెరువుల నీరు ఇవ్వాల్సి ఉందన్నారు. అదే విధంగా గత వైసిపి పాలనలో హంద్రీ-నీవా కాలువ మరమ్మత్తులు చేయక, వాటిని పరిరక్షణ చేయకున్నందుకు చాలా చోట్ల గండ్లు పడ్డాయని, ఈ పనులన్ని చేయాలని సియం చంద్రబాబు దృష్టికీ తీసుకెళ్ళగా వెంటనే 1 కోటి 25 లక్షలు విడుదల చేసారని, ఆ డబ్బుతో తాత్కాలిక పనులు చేపట్టి, హంద్రీ-నీవా కాలువ ద్వారా నీరు విడుదల చేసామన్నారు. ప్రతి చెరువూకు నీరు అందించి, రాయలసీమను రతనాల సీమగా మార్చడమే చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి వెంకటరాముడు, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శీ నీరుగంటి చంద్రశేఖర్, కన్వీనర్ సిద్దలింగప్ప, తొగటవీర క్షత్రీయ సంఘం సభ్యుడు సిసి హరిదాస్, మాజి ఎంపిపి వెంకటేషులు, చాకార్లపల్లి శ్రీరాములు, మాజి సర్పంచు రామాంజి, మాగెచెరువు సర్పంచు నరసింహ, పిఎన్ రామాంజి, పెనుకోండ నియొజకవర్గ తేదేపా కార్యదర్శి శివశంకర యాదవ్, ఆకుల రమన, శ్రీధర్, అన్సర్ బాషా, జనసేన గంగాధర్, మహేంద్ర, మద్దిలేటి, గోరంట్ల మచ్చా అశోక్, వృషభా, సోమందేపల్లి యువ తేదేపా నాయకులు నరేంద్ర, పెద్దకోడిపల్లి ప్రకాష్ తదితరులు పాల్గోన్నారు.

# టింబక్టు కలెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో పచ్చి రొట్ట విత్తనాలు పంపిణి

**రామగిరి మేజర్ న్యూస్:** టింబక్టు కలెక్టివ్ సంస్థ గత 34 సంవత్సరాల నుండి పర్యావరణం, మహిళలు, రైతులు, వికలాంగులు, పిల్లల, , వ్యవసాయ కూలీలు, కళాకారులతో పని చేయడం జరుగుతున్నది.పర్యావరణం లో భాగంగా ఉమ్మడి భూముల సంరక్షణ చేపడుతున్నది. అదే విధంగా గ్రామ ఉమ్మడి వనరు అయిన నీటి వనరుల మరమ్మత్తులు రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను మారాలని రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ ద్వార చేస్తోంది . ఈ కార్యక్రమం రొద్దం, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని 12 పంచాయతీ లలో 16 గ్రామాల్లో రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా నిర్వహించడం జరుగుతుంది. రామగిరి మండలంలోని రామగిరి , పోలేపల్లి , శేషం పల్లి , దుబ్బార్లపల్లి గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రామగిరి మండలంలోని రామగిరి మండలంలోని పోలేపల్లి రామగిరి సేంద్రీయ వ్యవసాయం చేయడానకి ముందుకు వచ్చిన 30 మంది రైతులకి పచ్చి రొట్టె విత్తనాలు పంపిణి చేయడం జరిగింది.ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రవి మాట్లాడుతూ ఈ పచ్చి రొట్టె విత్తనాలు వేసుకొని భూమిని సారవంతం చేసుకొని చిరు దాన్యాలు పంట



పెట్టుకొని తక్కువ పెట్టు బడితో ఎక్కువ ఆదాయం రైతు పొందాలి అని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ కోఆర్డినేటర్ సన్నప్పయ్య, కల్పవల్లి సొసైటీ సీఈఓ చిరంజీవి , ఉక్కడం రవి ,కార్యకర్తలు ముత్యాలయ్య , ఆదినారాయణ, శేట్టిపల్లెప్ప, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ వెన్నెల , వసుంధర ,వెంకట రెడ్డి ,రామగిరి జన చైతన్య సమైఖ్య లీడర్లు మరియు సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## పౌర్ణమి సందర్భంగా..

## అరుణాచల గిరి ప్రదర్శన

**- ఆర్టీసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోండి**
**-డిపో మేనేజర్ సత్యనారాయణ.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పౌర్ణమి సందర్భంగా ఈనెల 12వ తేదీన ఏపీఎస్ఆర్టీసీ ధర్మవరం డిపో వారిచే అరుణాచలం గిరి ప్రదర్శన, కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ఈనెల 11వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..... రాను పోను చార్జీ 1400 రూపాయలు ఉంటుందని తెలిపారు. దర్శనానికి వెళ్లవలసిన భక్తాదులు ఆన్లైన్లో గాని, బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో గాని సీట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. భగవంతుని సేవలో భక్తులు - భక్తుల సేవలో ఏపీఎస్ఆర్టీసీ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 6303151302 గాని 9959225859 కు గాని సంప్రదించాలని తెలిపారు.

### కూటమి నేతలను కలిసిన

# నూతన మార్కెట్ యార్డ్ చైర్పర్సన్

**-అభినందించిన పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత, చిలకం మధుసూదన్ రెడ్డి.**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గా భాజపా సీనియర్ నాయకురాలు అంబటి అరుణశ్రీను, ఉపాధ్యక్షులుగా ముళ్ళగూరి అయ్యప్పతో పాటు 13 మంది సభ్యుల పేర్లను ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సందర్భంగా అంబటి అరుణశ్రీ ముళ్ళ గురి అయ్యప్ప లు రాప్తాడు ఎమ్మెల్యేపరిటాల సునీత గృహములో పరిటాల సునితను, పరిటాల శ్రీరామ్ ను, అదేవిధంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వారి స్వగృహంలో కూడా ఇరువురు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, చిలక మధుసూదన్ రెడ్డి లు అంబటి అరుణశ్రీకు ముళ్లగూరి అయ్యప్పకు, డైరెక్టర్లకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. మీ నూతన కమిటీలో వ్యవసాయ మార్కెట్ మరింత అభివృద్ధి బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌ను అభినందించిన రామగిరి టిడిపి నాయకులు..



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా కనగానిపల్లి మండలం నాకొద్దు నాన్న వేపుకుంట గ్రామానికి చెందిన బోయపాటి సుధాకర్ నాయుడు నియమించడం జరిగింది ఈ సందర్భంగా శనివారం వెంకటాపురంలోని రామగిరి తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు కనగానపల్లి సోషల్ మీడియా ప్రతినిధి నాగేంద్ర యాదవ్ తదితరులు ఆయనను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాం..



**రామగిరి మేజర్ న్యూస్:** కుల రహి తసమాజం కోసం పాటుపడిన మహనీ యుడు స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా శని వారం రామగిరి మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు అరుణ ,ననిత లక్ష్మి, విద్యార్థులు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారత దేశ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా గోరంట్ల పట్టణం నందు అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్రపటానికి వివిధ దళిత సంఘాలు నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి ఉప ప్రధానిగా సేవలందించిన బాబు జగ్జీవన్ రావు మన కులంలో పుట్టడం మన అదృష్టమని, మన కులంలో పుట్టినటువంటి వ్యక్తి ఈ దేశంలో ఎన్నో సేవలతో పాటు చట్టాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ రమేష్ బాబు, మాజీ గోరంట్ల ఎమ్మార్పీస్ కన్వీనర్ బూదిలి లక్ష్మీపతి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వానవోలు నారాయణ, కేఎన్ బాబు, పూజారి ఓబుల్ కుమార్, ఈశ్వరప్ప, విజయ్ కుమార్, రమణ, కొంగల మునీంద్ర, నరసింహప్ప బిజెపి నరసింహులు నర్సింమూర్తి, తిప్పయ్య, ఎజి ధనుంజయ తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

## నేటి నుంచి వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

**-పలు కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో ఈ నెల 6 వ తేదీ ఆదివారం, 7 వ తేదీ సోమవారం, 8 వ తేదీ మంగళవారం 3 రోజులపాటు ధర్మవరం నియోజకవర్గంలో ధర్మవరం ఎమ్మెల్యే, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటిస్తున్నట్లు ఎన్డీఏ కార్యాలయ, నియోజకవర్గ, మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఆదివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, శ్రీరామ శోభాయాత్ర, గుడ్ షెడ్ కొట్టాల లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం, రాంనగర్ లోని శ్రీరామ దేవాలయాల, గీతా నగర్ లోని శ్రీరామ దేవాలయ, దిమ్మిల్ సెంటర్లోని శ్రీరామ దేవాలయం, గొట్లురు శ్రీరాముల సందర్శన,ప్రజల సమస్యల పరిష్కారానికై ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉండుట, హాకీ టోర్నమెంట్ ప్రారంభోత్సవం ఉంటుందన్నారు,7 వ తేదీ సోమవారం బత్తలపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరం ప్రారంభోత్సవం, మధ్యాహ్నం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండుట, 8వ తేదీ ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు అనంతపురం అరవింద్ నగర్ లో మదర్ మిల్క్ బ్యాంక్ ధన్వంతరి మీటింగ్ హాల్ ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు, మధ్యాహ్నం 12 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బ్యాంకర్లతో సమావేశం తదితర కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. కావున మంత్రి పర్యటన కార్యక్రమంలో ప్రజలు ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## హుల్లెకెరలో మారమ్మ దేవత జాతర



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉల్లేకెర గ్రామంలో వెలసిన మారమ్మ దేవత జాతరను నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎం. దేవరాజు,ఆలయ కమిటీ సభ్యులు ఎం. మంజునాథ, ఎచ్.మంజునాథ, బి.భూతరాజు, లక్ష్మమ్మ మరియు ఉల్లే కేర దేవరపల్లి గ్రామ ప్రజలు తెలిపారు. 15 వ వార్షికోత్సవంలో భాగంగా కొగ్గేనరు గుడి కట్టు భక్తులు గ్రామస్తులు ఎమ్మే నవర అన్నదమ్ములు మారమ్మ దేవత జలధి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 6వ తేదీ ఆదివారం మారమ్మ దేవత కరియమ్మ దేవతలకు మహా మంగళహారతి, జలది ఉత్సవ కార్యక్రమం,7వ తేదీ సోమవారం తెల్లవారుజామున మారమ్మ ,కరియమ్మ దేవతలకు గంగా స్నాన పూజ, ఆడబిడ్డలకు ప్రసాద వితరణ, అగ్నిగుండం,గర్భగుడి ప్రవేశం, 101 నైవేద్యాలు, కళస స్థాపన, మధ్యాహ్నం మారమ్మ దేవత బ్రహ్మ రథోత్సవం,రాత్రి పూల పల్లకి రథోత్సవం, కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. 8వ తేదీ మంగళవారం 8 గంటలకు అమ్మవారికి తలనీలాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారమ్మ దేవత జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు, ఆశీర్వాదం పొందాలని గ్రామస్తులు కోరారు.

## రొళ్లలో జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు



రొళ్ల మేజర్ న్యూస్: రొళ్ల పట్టణం నందు నరసింహస్వామి కమ్యూనిటీ భవనంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను రొళ్ల గ్రామ ప్రజలు , ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు అనంతరం బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం, శ్రీనివాస్, నరసింహమూర్తి,కరియన్న, మంజునాథ్,కాంతరాజు, కృష్ణమూర్తి, ప్పస్వామి, లక్ష్మీదేవి,రంగప్ప, తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి తహసిల్దార్ కార్యాలయము,బిసి బాలుర వసతిగృహంలో శనివారం స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి తహసిల్దార్ సుబ్బారావు,హాస్టల్ వార్డెన్ సికిందర్ భాషలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ అణు గారిన వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు స్వర్గీయ జగ్జీవన్ రావ్ అని తెలిపారు. బీసీ హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి సమాజ సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ఇప్పటికీ అందరికీ మార్గదర్శకంగా నిలుస్తోందని ఆయన తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శ్రీ సత్య సాయి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ వైద్యాధికారిని డాక్టర్ ఫైరోజా బేగం ఆకస్మిక తనఖీ చేశారు. ప్రజలకు అందించు సేవలు, ఆసంక్రమిత వ్యాధుల పై జరుగు సర్వే,మాత శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, అంటు వ్యాధులు మొదలగు కార్యక్రమములు, ఓపి సేవలు, ల్యాబ్, కాన్పులు , పేషంట్స్ నకు అందించు వైద్య సేవల గురించి విచారించారు. ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు .ఈ కార్యక్రమములో వైద్యాధికారులు డాక్టర్ జ్యోత్స్న,డాక్టర్ మునీచంద్రిక, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, , సూపర్ వైజర్ వెంకట రమణ, చంద్రకళ, స్టాఫ్ నర్స్ లు అరుణ,పద్మావతి,ఫార్మసిస్ట్ నాగవేణి, ఎంఎల్ హెచ్పీలు ఆరోగ్య కార్యాకర్తలు, పాల్గొన్నారు.

## రైతుపై తేనెటీగలు దాడి



రొళ్ల మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా రొళ్ల మండల పరిధిలో గల టీ,డీ,పల్లి, గ్రామానికి చెందిన రైతు మాలేగౌడ తన వ్యవసాయ పొలంలో పని చేసుకుంటున్న సమయంలో తమ పొలంలో ఉన్న చెట్లపై కొమ్మలకు ఉన్న పెద్ద తేనె పట్టును కోతులు కొమ్మలను కదిలించడంతో తేనెటీగలు ఒక్కసారిగా లేచి రైతు మాలేగౌడ పై దాడి చేశాయి. అకస్మాత్తుగా తేనెటీగలు దాడి చేయడంతో రైతు ఎటు తప్పించుకోలేక పోయాడు తేనెటీగలు ఆయన శరీరంపై ఎక్కువసార్లు కుట్టడంతో ఆయన శరీరం మొత్తం వాపు రావడంతో అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు విషయాన్ని గ్రహించిన గ్రామస్తులు అతడిని రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించి అతనికి ప్రాథమిక చికిత్స అందించారు అనంతరం మెరుగైన చికిత్స కోసం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

కదిరి, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ జగ్జీవన్ రాం జయంతి వేడుకలను శనివారం కదిరి పట్టణంలో పలువురు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు వైసిపి నాయకులు ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రావు దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కౌన్సిలర్లు రాంప్రసాద్, షేక్ బాబ్జాన్, చెన్నూరు గంగాధర్, మెగా అంజాద్, ఏహసాన్ , ఇతర నాయకులు పాల్గొన్నారు. ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేయనున్న బాబు జగ్జీవన్ రాం విగ్రహ సభాస్థలి వద్ద ఎంఈఎఫ్ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత దేశ స్వాతంత్ర పోరాటంలో ఆయన కీలకపాత్ర పోషించారని భారత నిర్మాణానికి తన సర్వశక్తులు అర్పించారని కొనియాడారు. బాల్యం నుండి సమాజంలో అసమానతలను ఎదుర్కొంటూ విద్యా రంగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచారన్నారు. దళితుల అభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. ప్రజల హక్కుల కోసం సాగించిన ఆయన ఉద్యమాలు ఇప్పటికీ ప్రేరణగా నిలుస్తున్నా యని తెలిపారు. త్వరలోనే కదిరి పట్టణంలో ఆయన విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృషి చేస్తున్నారని మాదిగ జాతి తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు ఆనంద్, జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర నాథ్, జయరాం, రాము,



శ్రీనివాసులు, ఆది నారాయణ, విశ్వనాథ్, మారుతి లక్ష్మన్న, కిష్టప్ప, పుల్లన్న, శివ, హరి ప్రసాద్, దివాకర్ , గంగాధర్, ప్రతాప్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

### శాంతినికేతన్ పాఠశాలలో

బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు పాఠశాల అధినేత, గురుబ్రహ్మ అవార్డు గ్రహీత మోమిన్ సలీం భాష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మూమెంట్ సలీం భాష మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు భారతదేశ ఒక అమూల్య రత్నమని తెలిపారు. భారత స్వాతంత్ర సమరయోధుడు అని, సంఘసంస్కర్త అని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని తెలిపారు. అంటరాని వారికోసం విశేషంగా కృషిచేసిన మహనీయుడు బాబు జగజీవన్ రాం అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు

**- మళ్లీ రానున్నది వైసీపీ ప్రభుత్వమే - నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : వైకాపా పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి పదవులు దక్కుతాయని, అదేవిధంగా వారికి అన్ని విధాలుగా అండగా ఉంటా నని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక షాదీ మహల్ నందు నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ కోసం సైనికుడి లాగా పని చేసి పార్టీని బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. కష్టకాలంలో పార్టీ కోసం ఎవరైతే ఎక్కువ కష్టపడతారు వారికి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అందలమెక్కించడం ఇప్పటి వరకు మనం చూస్తూనే ఉన్నాం. అదేవిధంగా నాయకులు ,కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని అప్పుడే వైసీపీ పార్టీ పూర్వ వైభవం వస్తుందని ధైర్యం చెప్పారు. మీకు అన్నివేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. పార్టీ అధిష్టానం సూచన మేరకు గ్రామస్థాయి నుండి, అన్ని విభాగాల కమిటీలను బలోపేతం చేయాల్సి న బాధ్యత మీ పైనే ఉందన్నారు. అలాగే ఈనెల 8న వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీ సత్య



సాయి జిల్లా కు రానున్నారు. జగన్మోహన్ రెడ్డి రాకను మనందరం పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, కన్వీనర్ రాజు నాయుడు, జడ్పిటిసి, దామోదర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, లక్ష్మిరెడ్డి, కృష్ణారెడ్డి, అంజనప్ప, రమణ, రామ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, హరి, అరుణ్, షామీర్ భాష, తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకలకు భక్తులకు ప్రత్యేక ఆహ్వానం..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మం డల పరిధిలో గల నీలకంఠాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నందు శ్రీరామనవమి పండుగ సందర్భంగా.. ఆది, సోమ, మంగళ, మూడు రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజ, సీతారాముల కల్యాణోత్సవం సామూహిక వివా హాలు, వైభవంగా నిర్వహించబడును. మడకశిర నియోజకవర్గంలోని భక్తాదులు ప్రతి ఒక్కరూ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షాలు పొందాలన్నారు.

## జిల్లా స్థాయి మట్టి కుస్తీ పోటీలు...

హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలోని సుగూరు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం అలవాయి. అయితే ఈసారి ఉట్ల పరుస తో పాటు భక్తులను అలరించే విధంగా సాయంత్రం ఐదు గంటలకు ఆలయ ప్రాంగణంలో ఆర్.కే వ్రేస్లింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఆలయ ట్రస్ట్ సహకారంతో ఉమ్మడి అనంతపూరం జిల్లా స్థాయి మట్టి కుస్తీ పోటీల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కావున భక్తులందరూ ఇలాంటి కార్యక్రమాన్ని చూసి ఆనందించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి బాల బాలికలు పాల్గొంటారని ఆర్కే వ్రేస్లింగ్ అకాడమీ ఇంటర్నేషనల్ ప్లేయర్ రమేష్,వారి బృందం తెలిపారు.

## ఘనంగా జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతినీ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎంపీపీ దాసరి సునీత తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని గా, సమ సమాజ స్థాపన కై ఎంతో కృషిచేసిన కృషివలుడు అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల రాజకీయ ప్రస్థానం కోసం పోరాడిన వ్యక్తి 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో 30 సంవత్సరాలు కేంద్రమంత్రిగా సేవలందించాడు. హరిత విప్లవానికి నాంది పలికిన మహనీయుడు అంతేకాక తన జీవితంలో 55 సంవత్సరాల పాటు రాజకీయం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు. మనమందరం ఆయన యొక్క అడుగుజాడల్లో నడుస్తూ ఆశయాలని కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భాస్కర్,ఎంపీడీవో సాల్మన్ రాజ్, ఏవో హనుమంత్ రెడ్డి, పిఆర్‌జేఇ మద్దిలేటి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి చెందాలంటే విద్య దిక్సూచిగా పనిచేస్తుంది : కలెక్టర్

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** సమాజంలో సమానత్వం, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు స్వర్గీయ శ్రీ బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవనరామ్ 118 జయంతి సందర్భంగా పుట్టపర్తి లోని సాయి ఆరామం నందు జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ రత్న, సర్పంచ్ పంచరత్నమ్మ, ఆర్డీవో సువర్ణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ సుదీర్ఘ కాలం కేంద్ర మంత్రివర్గంలో వివిధ శాఖల్లో పని చేయడం ఆయన దక్షతకు నిదర్శనం తెలిపారు.కార్మిక, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక, ఆధునిక సంస్కరణలు తెచ్చారన్నారు.దేశ ప్రగతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. సమాజంలో అభివృద్ధి చెందాలంటే విద్య దిక్సూచిగా పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని ప్రభుత్వం కల్పించే ప్రోత్సాహాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వ్యక్తిగతంగా సోలార్ రూఫ్



టాప్ సెటప్ ప్రోగ్రామ్ ఎస్సీ ఎస్టీల కోసం గ్రామాల్లో 3 నుండి 5 ఎకరాల భూమిని, మండల స్థాయి 5 నుండి 10 ఎకరాల భూమిని గుర్తించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ఎస్సీ, ఎస్టీ గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 50 వేల రూపాయలు, ఎస్సీ ఎస్టీలకు ఒక ఇంటికి గృహ నిర్మాణాల పనుల కోసం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తుల కోసం ప్రభుత్వం 5.61 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సమాజంలో అభివృద్ధి చెందాలంటే చదువు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఎస్పీ రత్న మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని, ఆయన చేసిన సేవలు గురించి స్మరించుకోవాలని తెలిపారు.భారత స్వాతంత్ర రెండు విభాగాలుగా విభజించవచ్చునని తెలిపారు. కార్మికులకు, అణగారిన వర్గాలకు, రైతులకు అనేక సంస్కరణలు చేపట్టిన మహనీయుడని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్ లో వివిధ మంత్రిత్వ శాఖలో సేవలందించారన్నారు. జాతీయ భద్రత, ఆహార భద్రత నెలకొల్పడంలో ఆయన పాత్ర వెలకట్టలేనివన్నారు. పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం బాబు జగ్జీవన్ రామ్ అని అభివర్ణించారు. విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని, ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని కోరారు. స్వాతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అధికారులు,వివిధ సంఘాల నేతలతో కలసి డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు దళిత సంఘాల నేతలు బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## ప్రజలకు జగన్ వైకుంఠం చూపిస్తే..
# చంద్రబాబు కైలాసం చూపుతున్నారు..
### - రాష్ట్రానికి ఇద్దరు రాహు, కేతువులుగా దాపురించారు - ఎంపీ తులసి రెడ్డి విమర్శ

**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపిస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు కైలాసం చూపుతున్నారని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలోని కదిరి అసెంబ్లీ ఇంచార్జ్ కె.ఎస్. షానవాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలోకి పడ్డట్టు తయారయిందని విమర్శించారు. వైసీపీ రాష్ట్రా న్ని అప్పుల అరాచక జీవితం డ్రగ్స్ గంజా యి ఆంధ్రప్రదేశ్ గా మార్చిందని, కూటమి పాలనలో అంతకంటే అధ్వాంనగా తయారైం దంటూ ఆరోపించారు. మండలానికి 4



మద్యం షాపులు, 40 బెల్ట్ షాపులు అన్నట్లు మద్యం పాలసీ తీసుకొచ్చారంటే మండిపడ్డారు. పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి కంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అప్పులు చేస్తోంది. ప్రజలపై 15,485 కోట్ల అదనపు విద్యుత్ సర్దుబాటు చార్జీలు పేరుతో మోపిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో నిరుద్యోగ భృతి, తల్లికి వందనం అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు ఆడబిడ్డ నిధి ఏమయ్యాయి అంటూ ప్రశ్నించారు. వక్ఫ్ బిల్లు సవరణ రాజ్యాంగ వ్యతిరేకమని, బోర్డు నియామకం లో ముస్లిం యేతర వారిని నియమించడం అన్యాయమని తెలిపారు. వక్ఫ్ బోర్డు కు దానం చేయాలంటే ఐదు సంవత్సరాలు ఇస్లాం ఆచరించి ఉండాలని విడ్డూరంగా ఉందని విమర్శించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అల్లా ప్రకాష్ , డిసిసి ప్రధాన కార్యదర్శి జైనుల్లా ,మైనార్టీ నాయకులు జబీబుల్లా, అమర్, ముత్యన్న, నాగరాజు, రమణ, రవి, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ప్రజాకవి యోగివేమన బ్రహ్మోత్సవాలు
### - విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్న వేమన ఆలయం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారు పల్లి ప్రజాకవి యోగి వేమన బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. నేటి నుండి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహకులు తుంగ నంద వేమారెడ్డి ఆధ్వర్యంలో పూలు, కాయలతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయానికి విద్యుత్ శోభ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. నేడు తెల్లవారుజామున కుంభం పోయడం ద్వారా బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని, అదే విధంగా రెండవ రోజు సోమవారం చాందిని బండ్లు కార్యక్రమం జరుగుతుందని అదేవిధంగా ప్రత్యేక వినోదం కొరకు పెద్ద ఎత్తున ఐదు బృందా లతో కూడిన ఆర్కెస్ట్రా నిర్వహించనున్నట్లు కార్య నిర్వాహకులు తుంగ నంద వేమారెడ్డి తెలిపారు. వేమన బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొని బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిరంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కర్ణాటక , తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు నుండి కడప, నెల్లూరు జిల్లాల నుండి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తాదుల కొరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నిర్వాహకులు తుంగ నంద వేమారెడ్డి తెలిపారు.

# శ్రీరామనవమి ఉత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన డిఆర్ఓ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: తపోవనంలోని శివశక్తి సాయి దేవాలయంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల ఆరో తేదీన నిర్వహించనున్న శ్రీరామనవమి వేడుకలకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం రోజు డిఆర్ఓ మలోలా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ రోజు సాయంత్రం సీతారామలక్షణ సమేత ఆంజనేయ స్వామి వారు సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయి కుమార్ ఇంటికి విచ్చేయనున్నారు. ఆరోజు వారింట్లోనే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఆరో




తేదీ ఉదయం దేవాలయం చేరుకొని అక్కడ ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ 10:00 నుండి 11 గంటల వరకు శ్రీరామదండు వారిచే కారకమంత్ర పారాయణం అనంతరం ఎదుర్కోలు ఉత్సవము కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం దేవాలయం విచ్చేసిన భక్తులకి నారాయణ సేవ ఉంటుంది. అదేరోజు సాయంకాలం షిరిడీలో వలె బాబా జీవించినప్పుడు జరిపినట్లుగా సాయంకాలం చందనోత్సవంలి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ యొక్క కళ్యాణ కార్యక్రమానికి చెందిన వాస్తవానికి చెందిన ఉత్సవానికి చందనోత్సవం కార్యక్రమానికి వై రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి బృందం రాఘవేంద్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలం పోళ సముద్రం టోల్ ప్లాజా వద్ద శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు ద్విచక్ర వాహనాలు అతి వేగంగా వచ్చి ఢీకొనడంతో పరిగి మండలం శ్రీరంగ రాజుపల్లికి చెందిన భాగ్యరాజు (23) అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో నాగరాజు పరిస్థితి విషమంగా ఉంది అనిల్ కుమార్, నరసింహామూర్తి అనే ఇద్దరికి స్వల్ప గాయాలు



కావడంతో హైవే అంబులెన్స్ 1033 వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జగన్.. ముందు మీ అమ్మను, చెల్లిని పరామర్శించండి

**-ప్రజలకు వైసిపి పార్టీ గుర్తు చేయడానికే ఈ జిమ్మిక్కులు**
**- మంత్రి సవితమ్మ**




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని చెరువు సమీపంలో హంద్రీ-నీవా కాలువ తెగిపోయిన విషయం తెలిసిందే. ఆ కాలువ మరమ్మత్తు పనులు పూర్తి అయిన సందర్భంగా శనివారం రాష్ట్ర చేనేత జౌళీ బిసి సంక్షేమ శాఖా మంత్రీ సవిత కాలువను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా, వారి పంటలకు నీరు అందించండి అని నీటి పారుదల శాఖా అధికారులకు ఆదేశాలిచ్చారు. మీడియాతో మంత్రి మాట్లాడుతు రాష్ట్రంలో వైసిపి హయంలోనే ఫ్యాక్షన్ రాజ్యం జరిగిందని, తన అక్కను ఇబ్బంది పెడుతుంటే అడ్డుకున్న ఓ చిన్నారిని పెట్రోల్ పోసి చంపిన ఘనత మీది కాదా, డాక్టర్ సుధాకర్ ని పిచ్చోడిని చేసింది మీరు కాదా, చంద్రయ్యను ఎ విధంగా చంపారో మీకు తెలీయదా అని ప్రశ్నించారు. కారు డ్రైవర్ ను చంపి డోర్ డిలివరి చేసింది మీరు కాదా, మహిళల పై మాన భంగాలు, హత్యలు చేసింది మీరు కాదా అంటు వైసిపి మీద నిప్పులు చెరిగారు. జగన్ అనంతకు పరామర్శ పేరుతో రావడం ఒ నాటకమని, జగన్ కు చిత్త శుద్ధి ఉంటే ముందు తన తల్లిని, సోదరి షర్మిలను పరామర్శించాలని, వైసిపి హయంలో హత్యలకు గురి అయిన వారి కుటుంబాలను పరామర్శించాలని, తమ మాన ప్రాణాలు కోల్పోయిన మహిళల కుటుంబాలను ఓదార్చాలని, తన సొంతం బాబాయి హత్యకు కారణమైన వారు ఎవరో తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రామ రాజ్యం వచ్చిందని, జగనాసురుడి కథ ముగిసిందన్నారు. జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన, ఎన్ని నాటకాలు ఆడిన వైసిపి పని ఐపోయిందని, ప్రజలు జగన్ చీటిని చించేసారన్నారు.

# ప్రకాష్ రెడ్డి.. నీ నీచ రాజకీయాలు మానుకో..

**-బడుగు బలహీన వర్గాల కోసం పుట్టింది పరిటాల కుటుంబం**
**-మీ కుట్రలు కుతంత్రాలకు జనం నమ్మరు**
**-తోపుదుర్తి మాయమాటలకు నమ్మే పరిస్థితిలో బీసీలు లేరు**
**-చిన్నాన్నను ఎవరు చంపారో తేల్చిన తర్వాతే జగన్ జిల్లాలోకి అడుగు పెట్టాలి**
**-టిడిపి నాయకుడు బోయపాటి అప్ప స్వామి**



**బత్తలపల్లి,మేజర్ న్యూస్ :** మొన్న జరిగిన ఎన్నికల్లో ఘోర పరాజయం పొందిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి ఇంకా జ్ఞానోదయం అయినట్టు లేదు.. ఇంకా నీచ నికృష్టమైన రాజకీయాలకు తెర లేపుతూ పరిటాల కుటుంబం పై అబాండాలు వేస్తే సహించే ప్రసక్తి ఉండదని బత్తలపల్లి చెందిన తెలుగు యువత నాయకులు బోయపాటి అప్ప స్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక టిడిపి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా బోయపాటి అప్ప స్వామి మాట్లాడుతూ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గుర్తుపెట్టుకో నీలా అధికారం కోసం ప్రాకులాడి ఉంటే రాప్తాడు ఎమ్మెల్యే గా పరిటాల శ్రీరామ్ ఉండేవాడన్నారు. ధర్మవరం తెలుగుదేశం కేడర్ ను మీ వైసీపీ వాళ్లు హత్యలు చేసి భయభ్రాంతులకు గురి చేస్తుంటే దిక్కులేని పరిస్థితుల్లో ఆనాడు మేము చంద్రబాబు నాయుడునీ అడిగితే అప్పుడు ఆయన పరిటాల శ్రీరామ్ కి నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పాడన్నారు. నియోజకవర్గ బాధ్యతలు తీసుకున్న రోజే ఆయన చెప్పాడు రాప్తాడులో ప్రకాష్ రెడ్డిని ధర్మవరంలో కేతిరెడ్డిని ఓడించి తెలుగుదేశం జెండాను ఎగరేస్తానన్నాడు. చెప్పిన విధంగానే కూటమి లో భాగంగా బీసీ నాయకునికి ధర్మవరం టికెట్ ఇస్తే ధర్మవరంలో కూటమిని గెలిపించి నేడు మంత్రిని చేసిన ఘనత మా పరిటాల శ్రీరామ్ దే నన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో అధికారంలో ఉన్నప్పుడు నీవు చేసిన అరాచకాలు నీవు మరిచిపోయిన ప్రజలు మాత్రం మర్చిపోలేదన్నారు. ప్రకాష్ రెడ్డి నేను ఒకటి అడుగుతున్నా పరిటాల కుటుంబాన్ని విమర్శించే స్థాయి నీది... నీకు పరిటాల కుటుంబానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. హైదరాబాదులో జరిగిన కారు బాంబు కేసులో తోపుదుర్తి పాత్ర ఎంత ఉందో ఇప్పటికీ జిల్లా ప్రజలే కాదు రాష్ట్రవ్యాప్తంగా అందరికీ తెలుసు. క్షణికావేశంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన గలాటలో లింగమయ్య మరణించడం బాధాకరం దీన్ని రాజకీయంగా వాడుకొని బీసీల మధ్య చిచ్చు పెట్టి నీ పబ్బం గడుపు కోవాలని చూస్తే ప్రజలే తిరగబడి మీ రాజకీయ సమాధికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలను పరిటాల కుటుంబం తెలుగుదేశం పార్టీ ప్రోత్సహించదన్నారు. బీసీ సోదరులు సైతం తోపుదుర్తి శవ రాజకీయాలను ప్రోత్సహించేందుకు సిద్ధంగా లేరన్నారు. ఇప్పటికైనా తోపుదుర్తి సోదరులు శవ రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న పరిటాల కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తే ప్రజలు కూడా విశ్వసిస్తారని ఆయన హితవు పలికారు.

## తోపుదుర్తి..
# తస్మాత్ జాగ్రత్త

**-కుటుంబాల మధ్య చిచ్చుపెట్టడంలో మీకు మీరే చాటి.**
**-తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై టీడీపీ నాయకుడు ఫైర్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** తోపుదుర్తి...తస్మాత్ జాగ్రత్త కులాలు, మతాలు మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్దిపొందడానికి ప్రయత్నిస్తే బీసీలంతా ఏకమై మిమ్మలను రాజకీయ సమాధి కట్టడానికి సిద్ధంగా ఉన్నామని టీడీపీ నాయకులు మిత్తి గొల్ల వరదరాజులు విరుచుకుపడ్డారు. శనివారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో టీడీపీ ఎస్సీసెల్ మండలఅద్యక్షుడు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రేగాటిపల్లి వరదరాజులు మాట్లాడుతూ.... తోపుదుర్తి కుటుంబంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి వయసు పెరిగిన బుద్ధి పెరగడం లేదన్నారు. ఇప్పటికీ వారి అధినాయకుడు జగన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలు మోసాలకు అలవర్చుకొని జిల్లాలో కూడా అదే రాజకీయాలు కులాల మధ్య వైశ్యామ్యాలు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. బీసీ ఎస్సీ ఎస్టీలు వైసిపి కుల చిచ్చులో పడకుండా మేల్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా దాడులు చేసుకొని అందులో ఒకరు మరణిస్తే బీసీ కార్డును సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి తోపుదుర్తి కుటుంబం కుట్రలు చేస్తున్నారన్నారు. పరిటాల, సానే , మద్దెల చెరువు కుటుంబాలు అన్యోన్యంగా ఉండగా అవి చూసి ఓర్వలేక వారి కుటుంబాల మధ్య చిచ్చు పెట్టడం వల్లనే వందలాది మంది ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వచ్చిందని వారు విమర్శించారు. హైదరాబాద్ లో జరిగిన కారు బాంబు కేసులో 26 మంది చనిపోయారని అందులో తోపుదుర్తి కుటుంబానిదే ప్రధాన పాత్రని వారు విమర్శించారు. పరిటాల కుటుంబాన్ని ఓడించడానికి మీరు చేస్తున్న శవ రాజకీయాలను ఎవరు నమ్మరు అన్నారు. రాప్తాడు నియోజకవర్గం ఏర్పడినప్పుడు ఆ నియోజకవర్గంలో గెలిచి టిడిపి జెండా ఎగురవేసిన ఘనత కూడా పరిటాల సునితమ్మదే అన్నారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి లో చిన్నపాటి సంఘటన వల్ల దాడులు చేసుకోగా కురువ లింగమయ్య మృతి చెందితే దానికి రాజకీయ రంగు పులిమి పరిటాల కుటుంబాన్ని కారకులుగా చూపించడం నీ నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు. మీరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ వెంటే ఉమ్మడి జిల్లా బీసీలందరూ ఉంటారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని పరిటాల కుటుంబాన్ని విమర్శించుకోవడం మానుకోవాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో బీసీలే శాశ్వతంగా గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. జగన్ రెడ్డి కూడా రామగిరి కి వచ్చేటప్పుడు తన కుటుంబంలో చెల్లెళ్లు ఇద్దరికీ న్యాయం చేసి అడుగు పెట్టాలన్నారు. తన సొంత చిన్నానను దారుణంగా హత్య చేస్తే వాటిని ఇప్పటికీ తేల్చలేక మరో చెల్లెలు షర్మిల కు ఇప్పటికీ వాటాలు పంచకుండా మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. తండ్రి చనిపోతే ఆ శవం ముందే సంతకాల సేకరణ చేపట్టిన జగన్ అది మీ అధినాయకుడు కావడం సిగ్గుతో తలవంచు కోవాలన్నారు. తండ్రి చనిపోయిన బాధ కంటే ముఖ్యమంత్రి కావాలని వ్యామోహం ఉన్న జగన్ ఎప్పటికీ శాశ్వత రాజకీయ నాయకుడు కాలేరని వారు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్‌ను కలిసిన మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు

**-రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచన**



**రామగిరి మేజర్ న్యూస్:** ధర్మవరం, రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ల ఛైర్మన్ లు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వం తాజాగా వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్లను నియమించింది. ఇందులో కనగానపల్లి మండలం వేపకుంట గ్రామానికి చెందిన బోయపాటి సుధాకర్ నాయుడు రాప్తాడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా, ధర్మవరం మార్కెట్ యార్డు ఛైర్మన్ గా అరుణశ్రీ నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో సుధాకర్ చౌదరి రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ముందుగా పరిటాల ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటు ధర్మవరం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అరుణశ్రీ, వైస్ ఛైర్మన్ ములుగూరు అయ్యప్ప అనంతపురంలోని పరిటాల నివాసానికి వచ్చి ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి శ్రీరామ్ తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. సుధాకర్ చౌదరి కూడా అనంతపురం వచ్చి శ్రీరామ్ ను కలిశారు. తమకు ఈ అవకాశం ఇచ్చినందుకు ఇద్దరు ఛైర్మన్లు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. వారికి అన్ని విధాలుగా సేవలందించాలని ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ సూచించారు. పార్టీలో మొదటి నుంచి కష్టపడుతున్న తమని గుర్తించి ఛైర్మన్ పదవి ఇచ్చారని వారు అన్నారు. పరిటాల కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని సుధాకర్ చౌదరి అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం పని చేస్తామని ఇద్దరు ఛైర్మన్లు తెలిపారు.

# హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తోంది ఎవరో ప్రజలకు తెలుసు

**-తోపుదుర్తి సోదరులపై తెలుగు యువత నాయకుడు మండి పాటు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో హత్య రాజకీ యాలను ఎవరు ప్రోత్సహిస్తుంది ప్రజలకు తెలుసు అని తెలుగు యువత నాయకుడు తరిగోపుల చౌదరి మండిపడ్డాడు. శనివారం మండల పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో ఎంపీపీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దూరంగా ఉన్నప్పటికీ కూడా క్షేత్రస్థాయిలో ప్రజలను రెచ్చగొట్టి హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నది తోపుదుర్తి బ్రదర్స్ కాదా ఇలాగే వ్యవహారిస్తే మళ్లీ కూడా ప్రజలు విశ్రాంతి కల్పిస్తారన్నారు. పరిటాల కుటుంబం ముందు నుంచి కూడా నలుగురికి అన్నం పెట్టి సహాయ సహకారాలు అందించిన చరిత్ర ఉందన్నారు. నియోజవర్గం అభి వృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిపిన చరిత్ర కూడా పరిటాల కుటుంబానికి దక్కిందన్నారు. నీవు ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి కూడా ఏ పనులు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశావు ప్రజాక్షేత్రంలోకి వచ్చి చూపాలని డిమాండ్ చేశారు.

## ఎస్ టి యు ఆధ్వర్యంలో
# డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశపు మాజీ ఉప ప్రధానమంత్రి బాపు జగజీవన్ రామ్ 118 వ జయంతి ఎస్ టి యు అనంతపురం జిల్లా శాఖ తరపున పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ సురేష్, ఉపాధ్యాయ కన్వీనర్ కిషోర్ జిల్లా నాయకులు చలపతి, బాబ్జి నాయక్, రామాంజనేయులు డేనియల్, మల్లికార్జున నగర నాయకులు వన్నూరప్ప సంజప్ప రామకృష్ణ, నరసింహులు, కుల్లాయప్ప నారాయణస్వామి, నాగేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటాం

### - దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రామగిరి మండలంలో జరిగిన ఓ ఘర్షణలో మృతుని కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈనెల 8న విచ్చేస్తున్న వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని అడ్డుకొని తీరుతామని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు రాష్ట్రంలో వేలమంది ఎస్సీ ,ఎస్టీ, బిసి లపై దాడులు, హత్యలు జరిగాయన్నారు. అప్పుడు జగన్ నోరు మెదపలేదన్నారు. సొంతం చిన్నానని చంపితే ఇంతవరకు వారి కుటుంబాన్ని పరామర్శించిన పాపాన పోలేదన్నారు. సొంతం చెల్లెలు న్యాయం జరగలేదని మొరపెట్టుకున్నది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, జగన్ తొలిత తన ఇంట్లో చెల్లెలికి న్యాయం చేసి , రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో చంపబడ్డ కుటుంబానికి న్యాయం చేసి అప్పుడే మ గ్రామానికి మా మండలానికి వచ్చి నువ్వు న్యాయం చేయాలని ముత్యాలు డిమాండ్ చేశారు. కేవలం జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ధి , సొంత ప్రయోజనాలు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కోసం వచ్చి ప్రశాంతంగా ఉండే మా గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ కుటుంబాలను నువ్వొచ్చి చిచ్చు పెడతానంటే మేము ఊరుకునేది లేదని కచ్చితంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి, 27 రకాల సంక్షేమ పథకాలను రద్దుచేసి దళిత గిరిజనుల అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనకు అడ్డుకునేందుకు దళిత, గిరిజన సంఘాలు సహకరించాలని మద్దతు తెలపాలని ముత్యాలు కోరారు.

## దళిత బాంధవునికి ఘన నివాళి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఎమ్మార్పీఎస్, నాయకులు, దళిత మేధావులు, భారత మాజీ ప్రధాని, సంఘ సేవకుడు, దళిత బాంధవుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఆనాటి కాలంలో భారత దేశ ఉప ప్రధానిగా ఎదిగి తన నాయకత్వ పటిమను చాటుకుని, సేవా పరుడుగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని నాయకులు ఉద్బోధించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో రమణప్ప, కిష్టప్ప, భావన ఆనంద్, నారాయణ, శ్రీనివాసులు, ఎర్ర దొడ్డప్ప, లక్ష్మీపతి, శేఖర్, పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రాం ఆశయ సాధనకు కృషి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శనివారం నగరంలోని కె ఎస్ ఆర్ పాఠశాల ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ జర్నలిస్టు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పి. రామాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు దళిత నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా పనిచేసి దేశం గర్వించదగ్గ నాయకుడుగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

## శ్రీసంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణంకు విరాళాలు



కూడేరు మేజర్ న్యూస్‌లి కూడేరు మండలం అంతర్గంగా గ్రామానికి చెందిన గ్రామస్తులు శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి శనివారం శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో రథ నిర్మాణ నిర్వాహకులు కరణం నాగరాజుకు విరాళాలు అందజేశారు. విరాళాలు ఇచ్చిన వారిలో అంకాల పరమేష్ 25,000/- నేసే మహేశ్వరి 2000 /- ఏకే చంద్రశేఖర్ 2000 /- బుర్ర రామాంజనేయులు 2500, కురాకుల భీమ లింగ 2500, బొలిగొండ ఈశ్వరయ్య 2000 /- అంకాల వెంకటేష్ 1000/- బెలగూరి నాగరాజు 1000/- విరాళాలు అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అంతర్గంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఈనెల 12వ తారీకున జరిగే శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవానికి నూతన రథం నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, ఆలయంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, రథోత్సవం నాటికి అన్ని పనులు పూర్తి అవుతాయని గ్రామ పెద్దలు తెలిపారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని కొనసాగించాలి

### - కూడేరు మండల దళిత సంఘ నాయకులు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రం లో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు 118 వ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాజకీయ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజకీయ అన్ని దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ..

మహాత్మా జ్యోతి రావు పూలే, డా. బి. అర్. అంబేద్కర్ వంటి మహనీయులు దేశంలో నెలకొన్న అంటరాని తనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారుఅని తెలిపారు, స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా ఇటువంటి పరిస్థితులు మన దేశంలో ఉండటం గమనించిన బాబు జగజ్జీవన రాం వంటి వారు రాజ్యాధికారం ద్వారానే ఇటువంటి వాటిని సమూలంగా నిర్మూలించవచ్చని నమ్మి, ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటూ, ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. చట్ట సభల్లో పోరాడి కొంత మేరకు బహుజనులకు న్యాయం చేయడానికి వారు ప్రయత్నం చేశారు.అ రోజుల్లో ఆయన అపర చాణుక్యుడిగా పేరు పొందారు అని తెలిపారు.

బాబూ జగ్జీవన్ రామ్ ప్రజాభిమానం కలిగిన నాయకులని సమాజం దళిత జాతుల పట్ల అవలంభించే అంటరానితనం, వారికీ జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం జరపటానికి దళిత ప్రజలను సంఘటిత పరుస్థూ ఒక కార్యకర్తగా అయన ప్రజా జీవనంలోకి అడుగుపెట్టారు. 1930 లో గాంధీజీ సత్యాగ్రహొద్యం ఆరంభించినపుడు జగజీవన రామ్ పాల్గొన్నారు. ఎన్నోసార్లు లాఠీ దెబ్బలు తిన్నారు. ఒకవైపు సత్యాగ్రహం, మరోవైపు దళిత సమాజ సంస్కరణ కార్యక్రమం చేపట్టారు.1977, మార్చి 6న గుంటూరులో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగాన్ని వినడానికి అప్పటికిగత 38 ఏళ్లలో ఎన్నడూ రానంతమంది జనం వచ్చారుఅని తెలిపారు .బాబూ జగ్జీవన్ రామ్‌కు ఆంధ్రా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చిసత్కరించింది.అలుపెరుగని తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానికి ఇక సెలవంటూ, 1986, జులై 6న ఈ లోకాన్ని వీడారు.జీవిత మంతా దేశ సేవకు అంకితం చేసి నవ భారత నిర్మాణంలో నాల్గు దశాబ్దాలు అవిరళ కృషి చేసిన బాబూ జగజ్జీవనరాం పాత్ర మరువలేనిది.అందుకే బాబూజీకి యావద్భారతం నీరాజనం అర్పిస్తుంది. బాబూజీ అని ఆత్మీయంగా పిలుచు కుంటున్నది.ఆయన జయంతిని జాతీయ సమతా దినోత్సవంగా జరుపుతారు.అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న ఎమ్మార్పీఎస్ సీనియర్ లక్ష్మీనారాయణ రామచంద్ర రమణ కోడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ గారు లలితమ్మ రామాంజనేయులు సంజప్ప వెంకటేశులు సంగప్ప వైసీపీ నాయకులు తోపుదుర్తి రామాంజనేయులు ఈశ్వరయ్య శంకర్ రెడ్డి ఎస్టి నాయకులు శంకర్ నాయక్ సుబ్బా నాయక్ ఈశ్వర్ నాయక్ రామ్ దుర్గం కిష్టప్ప పెద్దన్న శాంత కుమార్ సుంకప్ప సాయి వంశీ ఓబులేసు హెచ్ పి ఎస్ నాయకులు ముత్యాలప్ప ఆదినారాయణ సువర్ణమ్మ పెన్నోబులేసు మారుతి వెంకటేశులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అన్నదానం ప్రారంభం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శనివారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోగులకు సహాయకులుగా వచ్చే వారికోసం ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. శ్రీ సాయి లక్ష్మీనరసింహస్వామి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 గంటల నుంచి ఒకటిన్నర గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రోగుల సహాయకులకు ఇది ఎంతగానో తోడ్పాటును కలిగిస్తుందని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇలాంటి అవకాశాన్ని కల్పించినందుకు ట్రస్ట్ సభ్యులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటడెంట్ డాక్టర్ బెనిడిక్టా, నరేంద్ర గుప్తా, జనార్ధన, నాగరాజు, శ్రీధర్, గోపాల్, గీత వాణి, కృష్ణమూర్తి, సోమనాథ్ గుప్తా బాలకృష్ణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుభాష్ చంద్రబోస్ భీమసేన ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ప్రకటించాలి : ఎంఈఎఫ్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ కు భారత రత్న అవార్డును ప్రకటించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని శనివారం నగరంలోని ఎం ఈ ఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ

50 ఏళ్లపాటు పార్లమెంట్ సభ్యులుగా, 30 ఏళ్లపాటు కేంద్ర మంత్రిగా దేశానికి సేవలు అందించిన మహానాయకుడు బాబు జగ్జీవన్ రాంకి భారత రత్న అవార్డు ప్రకటించి భారత ప్రభుత్వం తగిన గౌరవాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ. హనుమంతరావు,జిల్లా గౌరవ సలహాదారుడు సాకే పెద్దన్న, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కెపి నగేష్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు, టి.లక్ష్మన్న, సి.నాగరాజు, అనంతపురం నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టప్ప, జి.రామాంజినేయులు, ఎం సి నాగరాజు, కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.పీ. ఎర్రిస్వామి, ప్రధాన కార్యదర్శి వై. చిరంజీవి, తాడిపత్రి నియోజకవర్గం అధ్యక్షుడు పసలూరు శ్రీహరి పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా పార్టీ కార్యాలయంలో జగ్జీవన రావు జయంతి వేడుకలను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలతగా జగజీవన రావు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి మాట్లాడుతూ, , బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన, భారత స్వతంత్ర పోరాటం అదేవిధంగా,హరిత విప్లవంలో ఎనలేని కృషిచేసిన మాజీ ఉప ప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగజీవన్ రావు చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఆయన, కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా పౌర సరఫరాలు మొదటిసారిగా ప్రారంభించిన నాయకుడన్నారు., భారతదేశానికి పాకిస్తాన్ కు యుద్ధం జరిగినప్పుడు రక్షణ శాఖ మంత్రిగా ఉండి భారతదేశ గౌరవాన్ని భద్రతను కాపాడిన వ్యక్తి గా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, కౌన్సిలర్లు ఉమాశంకర్, రాజా, శ్రీనివాస్, మేఘన రమేష్, నాగేంద్ర, హనుమంతు, బలరాం, శ్రీనివాసులు, పార్వతమ్మ, వెంకట లక్ష్మమ్మ, సుధాకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, రంగే గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, తెలుగు యువత తిమ్మరాజు, మీడియా కోఆర్డినేటర్ రవి, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, జనసేనశివాజీ, డీలర్లు నాయకులు పాల్గొన్నారు.

## ఏడవ అంతస్తు నుంచి పడి వృద్ధురాలు దుర్మరణం

### మహిళ మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్న పోలీసులు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో ఏడవ అంతస్తు నుంచి పడి ఓ వృద్ధురాలు దుర్మరణం చెందారు. తూర్పు గోదావరి జిల్లా కి చెందిన హేమలత గత కొంతకాలంగా పుట్టపర్తి మున్సిపల్ పరిధి చిత్రావతి రోడ్డులోని శ్రీ రంగ సాయి ఎన్ క్లేవ్స్ లోని ఫస్ట్ ఫ్లోర్లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున ఏడవ ఫ్లోర్ కు వెళ్ళిన హేమలత అక్కడ నుంచి కిందపడి దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. హేమలత నిత్యం వ్యాయామం చేసేందుకు ఏడవ అంతస్తుకు వెళ్తుంటారని వ్యాయామం చేసే క్రమంలో కాలుజారి కింద పడిపోవడం వల్లే మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. వృద్ధురాలు కింద పడే క్రమంలో 11కేవీ విద్యుత్ తీగలపై పడడంతో స్థానికంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. పోలీసులు మాత్రం మహిళ మృతికి గల కారణాలపై భిన్న కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

## జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లోనే ముందుకు సాగుతాం

### - జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీఆర్ దాస్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చూపిన అడుగుజాడల్లోనే ముందుకు సాగుతూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసిఆర్ దాస్ పేర్కొన్నారు. శనివారం స్థానిక డిపిఆర్సి సమావేశ భవనంలో జరిగిన జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకల్లో దాస్ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మొదలైనప్పటి నుండి వొట్టి మాటలు కాకుండా గట్టి మేలు తలపెట్టి మాట్లాడిన మాట ప్రకా తప్పకుండా పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో " జగ్ జీవన్ రామ్ ఆశయాలు తూచ తప్పకుండా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు ఆయన స్థానిక సప్తగిరి సర్కిల్లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి సీఎం నరసింహులు , ఎన్ .ఎన్ సూరి ,దొడెప్ప, జెసిశేఖర్ , సఫ్లయర్స్ శివ , కుమార్, వీడియో శివ , రామంజి , చిన్న, నారాయణ స్వామి, నాగమ్మ , శాంతి , పద్మావతి , దీక్షిత్, నిఖిల్ ,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని శనివారం నగరంలోని ఆయన విగ్రహానికి ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించి దశాబ్దాల పాటు నిజాయితీగా రాజకీయాలు చేసి దేశానికి ఉప ప్రధానిగా చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని, ఆయన ఆశ సాధనకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సి తిరుపాల్,అధ్యక్షులు ఎం అజయ్ బాబు, ఉపాధ్యక్షులు కె ఆర్ సురేష్ బాబు,కార్యదర్శి జూటూరు పెద్దన్న,కోశాధికారి : ఏం ఓబులేసు, నరేష్, నరసింహులు, లక్ష్మణ్, రాయుడు, రామంజి , బాలు, మధు, శివ కుమార్, శివయ్య, రాంగోపాల్, నరేష్,శశికాంత్, రామచంద్ర, ప్రతాప్, మహేష్, చందు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని కదిలించి అపచారానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీకి బీఎస్పీ నాయకుల వినతి


**అనంతపురము మేజర్ న్యూస్** : రాయదుర్గంలో గుట్టు చప్పుడు కాకుండా ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహాలను కదిలించి అపచారానికి పాల్పడిన అధికారులు,ప్రజాప్రతినిధులపై తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, పి రాయలసీమ జోనల్ ఇన్చార్జి చిందనూరు నాగరాజు శనివారం జిల్లా ఎస్పీ జగదీష్ లను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 400 ఏళ్ల చరిత్ర కలిగిన రాయదుర్గం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘోర అపచారానికి పాల్పడిన ఆలయ ఈఓ నరసింహారెడ్డి, ఆ సమయంలో అక్కడ పాల్గొని విగ్రహాలను కదిలించిన టిడిపి నాయకులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నో లక్షల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించారని పేర్కొన్నారు. సీసీ కెమెరా ఫుటేజీలు విడుదల చేయమని కోరినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. సంబంధిత ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి కఠిన చర్యలు తీసుకునేల చూడాలని ఎస్పీ ని కోరారు. అనంతరం జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కూడా బీఎస్పీ నాయకులు కలిసి వెంకటేశ్వర స్వామి



ఆలయంలో జరిగిన ఘటన పై కఠిన చర్యలు తీసుకొనేలా చూడాలని కోరామన్నారు. ఎలా చూడాలని సైతం ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , దేవాదాయ శాఖ మంత్రి, ఎండోమెంట్ కమిషనర్ కు, టీటీడీ చైర్మన్ కు లేఖను సైతం లేఖలు పంపినట్లు జిల్లా ఎస్పీ తో తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు జిల్లా సెక్రెటరీ కుల్లాయప్ప మహిళా నాయకురాలు రత్నమ్మ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం :ఆల్ మేవా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : భారత దేశ స్వాతంత్ర సమరయోధుడు, జాతీయవాది భారతదేశ ఉప ప్రధాని కీర్తిశేషులు బాబు జగ్జీవన్ రామ్ జాతికి చేసిన సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ట్రెజరీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాతల్లో పేరుగాంచిన ప్రముఖుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ముఖ్యంగా సమ సమాజం స్థాపనకు బాబు జగ్జీవన్ రామ్ ఎంతగానో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. దళిత జాతుల పట్ల అవలంబించే అంటరానితనం వారికి జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మానవతావాది అని అన్నారు. తన జీవితమంతా దేశ సేవకు అంకితం చేసిన గొప్ప దేశభక్తులని అన్నారు. మహాత్మ గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్, మౌలానా ఆజాద్ లాంటి ఎందరో స్వాతంత్ర యోధులతో



కలిసి రాజ్యాంగంలో సామాజిక న్యాయం సాధించడానికి ఆయన కృషి చేశారన్నారు. ముఖ్యంగా సమానత్వం, భ్రాతృత్వం,ప్రతిపాదికనే దేశ సమైక్యత సాధ్యం పడుతుందని చాటిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. నేటి యువత జగ్జీవన్ రామ్ చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆల్ మేవా అధ్యక్షుడు షేక్షావలి, ప్రధాన కార్యదర్శి ఫరూక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఫక్రొద్దీన్ ఉపాధ్యక్షులు అశ్రఫ్ అలీ,జిలాన్, కోశాధికారి దౌలా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సునీల్ రాజుకు ఉగాది విశిష్ట పురస్కారం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : తెలుగు సంవత్సరాది ఉగాది విశ్వా వసు నామ సంవత్సరం 2025 సందర్భంగా వంద ప్రపంచ రికార్డులను పొందిన సంస్థ ఆర్ కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో, తెలుగు ఉమ్మడి రాష్ట్రాలలో, వివిధ రంగాలలో ప్రతిభను కనబరాచిన సాహితీ ప్రియులకు, సామాజిక సేవ, కళాకారులకు ఉగాది పురస్కార మహోత్సవం త్యాగరాయ గాన సభ, హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన చారి చే విశ్వా వసు నామ సంబంత్సర పంచాంగంతో ఈ మహోత్సవం ప్రారంభింపబడినది. ఇందులో భాగంగా సత్య సాయి జిల్లా మడకశిర నగర పంచాయితీలో ఏ సి పీ గా విధులు నిర్వర్తిస్తున్న బి సునీల్ రాజుని జ్ఞాపిక, శాలువాతో ముఖ్య అతిథిగా వచ్చిన సముద్రాల వేణుగోపాల చారి మాజీ కేంద్ర మంత్రి వి కె వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కృష్ణవేణి, రాజేంద్ర, మన ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్, మాధురి, వర్ధమాన నటి ఆర్ కె కళా సంసాకృతిక ఫౌండేషన్ ఫౌండర్, లయన్ దా రంజిత్ సన్మానించారు. ఈ సభకు విచ్చేసిన వక్తలు గతంలో సునీల్ రాజు వృద్ధాశ్రమాలకు నిస్వార్థంగా చేసిన సేవలు, తెలుగు ఉమ్మడి రాష్ట్రాల నుండి ప్రముఖులచే పొందిన అవార్డులు మరియు వృత్తి, ప్రవృతికి చేస్తున్న సమన్యాయం గురించి కొనియాడారు. ఈ సందర్భంగా ఉగాది విశిష్ట పురస్కారం అందుకున్న సునీల్ రాజుకి జిల్లాలోని పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక నంది సర్కిల్లో అంబేద్కర్ భవన్ వద్ద ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ సత్య సాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని సేవలను కొనియాడుతూ సమ సమాజ స్థాపనకే కృషి చేసిన నిత్య కృషివలుడు దేశ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నేత తన అద్భుతమైన సంస్కరణతో భారతదేశ ప్రజలకు విశేష సేవలు అందించిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీశ్ కుమార్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు అమర్ నాథ్, టీడీపీ నాయకులు భాస్కర్ (బాచి), ప్రెస్ వెంకటేష్, దుర్గా నవీన్, మురళీ దేశాయ్, అంజాద్, అన్వర్, నూరుల్లా, రవీంద్ర, బుస ప్రసాద్, కిరికెర మాజీ సర్పంచ్ రాము తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు : ఎస్పీ వి రత్న

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: ప్రజలచే 'బాబూజీ' అని పిలిపించుకున్న జగ్జీవన్ రామ్ దేశం గర్వించదగ్గ మహనీయుడని జిల్లా ఎస్పీ వి రత్న కొనియాడారు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా ఆయన సేవలు మరువలేనివని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ గారు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి యొక్క ప్రారంభం ఏదైనా కావచ్చు సమాజానికి దేశానికి ఉపయోగించినప్పుడే గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారని, అందుకు జగ్జీవన్ రామ్ జీవిత నేపథ్యమే తార్కాణమన్నారు. బాబు జగ్జీవన్ రామ్ బీహార్ లోని చాంద్వా గ్రామంలో 1908 జన్మించారని, జాతీయ ,రాజకీయ నాయకుడిగా గొప్ప సంఘసంస్కర్తగా ఎన్నో రకాల విలువలతో కూడిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన చిన్నప్పుడు ఎదుర్కొన్న కష్టాలు జీవితంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చాయన్నారు. దళితుల సంక్షేమ కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తులు జీవితాలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ ఐ లు మహేష్, వలి, ఆర్ఎస్ ఐ లు వీరన్న, వెంకటేశ్వర్లు , ప్రసాద్ ఏ ఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్
### – వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎగ్గుల



అనంతపురం, మేజర్ న్యూస్ : అంటరాని జాతుల వారికి సమానత్వం కోసం పోరాడి, చెప్పుకోదగిన స్వతంత్ర సమరయోధుడిగా ఆదర్శప్రాయుడిగా బాబు జగ్జీవన్ రావ్ నిలుస్తాడని వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎగ్గుల శ్రీనివాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఆ మహనీయునీ జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా వైకాపా నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం ప్రజలకు చంద్రబాబు తీరని అన్యాయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సెక్యూలర్ భారత రాజ్యాంగాని కి పూర్తిగా వ్యతిరేకంగా ఉన్న వక్ఫ్ సవరణ బిల్లు 2024 ను అడ్డుకోవాలని దేశంలోని ముస్లింలు కోరుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీకి వక్ఫ్ బిల్లును పార్లమెంటులో అడ్డుకునే బలం ఉన్నా ముస్లింల అభ్యర్థనను పక్కన పెట్టి రాజకీయ లబ్ధి కోసం పార్లమెంటులో వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా టీడీపీ వారు ఓటు వేసి దేశంలో ఉన్న ముస్లిం పౌరులకు తీరని అన్యాయం చేశారని వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకె హాబిబుల్లా శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నికల్లో ముస్లింలకు కంటికి రెప్పలా కాపాడుతామని చెప్పిన చంద్రబాబు నాయుడు ఆ విధంగా ఏ నాడు అడుగులు వేయలేదన్నారు. ఈ దినం టీడీపీ నాయకులకి ముఖ్యంగా నక్కా ఆనంద బాబు, నగూర్ మీరా లాంటి నాయకులకు నిద్రపట్టక ప్రతిదినం ఈ బిల్లు విషయమై జగన్ మీద ఏదో ఒక తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముస్లీం ప్రజలు ఏ పార్టీ వారు ఎవరు తమకు మద్దతుగా ఉన్నారు అనే విషయం అన్ని గమనిస్తున్నారన్నారు. టీడీపీ వారు వక్ఫ్ బిల్లు పార్లమెంటులో ఓటింగ్ విషయమై జగన్ పై చేస్తున్న దుష్ప్రచారం ను రాష్ట్ర ముస్లిం ప్రజలు గమనిస్తున్నారన్నారు. పార్లమెంటులో వైసిపి పార్టీ కి ఉన్న బలంతో అడ్డుకుంటామని, ముస్లింలకు న్యాయం జరిగే వరకు తాను పోరాడుతానని ముస్లీం లకు మాట ఇచ్చి అదే మాట మీద నిబడిన గొప్ప నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కొనియాడారు. భవిష్యత్తు లో తమకు మోసం చేసిన పార్టీలకు భవిష్యత్తు లో ముస్లింలు తప్పకుండా గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# అట్టహాసంగా నేషనల్ లెవల్ స్టూడెంట్ టెక్నికల్ సింపోయిజం ముగింపు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈవై ఈ 2K25 నేషనల్ లెవల్ స్టూడెంట్ టెక్నికల్ సింపోయిజం ముగింపు సదస్సు కు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు నిర్వహించడం వలన విద్యార్థులకు సరికొత్త ఆలోచనలకు నాంది పలుకుతాయని, విజ్ఞానాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. అలాగే ఏఐ లో కేవలం సిఎస్ఈ విభాగం ఒకటే కాదని ఈఈ ఈ విభాగం లో కూడా వాడ వచ్చునని దాని ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని తెలిపారు. రాబోవు సంవత్సరాలలో సోలార్ విద్యుత్ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. ఎలక్ట్రికల్ వెహికల్స్ కుడా రాబోవు కాలంలో మరింత అభివృద్ధి లోకి వస్తాయని తెలిపారు. ఎలక్ట్రకల్ విభాగంలో సరికొత్త ఆలోచనలకు ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని, ఇన్స్టిట్యూట్, ఇండస్ట్రీల మధ్య సంబంధాలను మెరుగుపరుచుకుంటే విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ ఈ వై



ఈ 2K25 లో క్విజ్, సెమినార్, పోస్టర్ ప్రజెంటేషన్, ట్రజర్ హంట్ లలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమనికి కన్వీనర్ గా డాక్టర్ యం.రామశేఖర్ రెడ్డి గారు, కోఆర్డినేటర్ గా డాక్టర్ శ్రీధర్, కో కోఆర్డినేటర్లు ఎం. రత్తయ్య, వై.మానస వ్యవహరించారు. కార్యక్రమంలో ఆచార్య ఎం. విజయ కుమార్, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య యన్. విశాలి, డాక్టర్ జితేంద్ర గౌడ్, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ జే. శ్రీనివాసులు, మాజీ ఆచార్యులు వి. శంకర్, భోధన, భోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో తెలంగాణ యువజన పర్తియాత్ర..

### – వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులు..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన శ్రీ సత్యసాయి భక్తులు శోభాయాత్రను నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే పర్తియాత్రలో భాగంగా శనివారం సాయంత్రం పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి ప్రత్యేక రథంపై శ్రీ సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి సుందరంగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే పర్తియాత్ర లో మొదటిరోజు నిర్వహించిన ఆంజనేయస్వామి దేవాలయం నుంచి గణేష్ గేట్ వరకు ఊరేగింపు నిర్వహించారు. శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ దంపతులు పర్తియాత్రను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సత్యసాయి భక్తులు పలు రకాల వేషధారణలతో సాంస్కృతిక



కార్యక్రమాలు నిర్వహించారు. ప్రదర్శనలో భాగంగా గిరిజన సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను నిర్వహించారు. హనుమాన్ కూడలిలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విద్యుత్ కాంతులు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమం

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలోని సద్దలపల్లి గ్రామంలో రాత్రి బస , పల్లె నిద్ర, కార్యక్రమం చేపట్టిన పోలీస్ అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామా లలో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు గ్రామాల లో రాత్రి బస , పల్లె నిద్ర ,కార్య క్రమాలు నిర్వహిస్తు న్నారు. హిందూపురం రూరల్ పరిధిలోని లేపాక్షి మండలంలోని సద్లపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్ పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులను పై ఆరా తీశారు. ప్రస్తుత పరిస్థితులపై గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటా మని, ఎవరైనా గొడవలకు పాల్ప డినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు, మహిళలు, బాల బాలికల పై జరిగే నేరాల గురించి , సైబర్ మోసాల బారిన పడ కూడదని, అపరిచి తుల కాల్స్, లింకులు క్లిక్ చేయరాదని, బ్యాం కు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని, చట్టా లపై



ప్రజలకు అవగా హన కల్పించారు. దుకాణదారులు తమ షాపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచిం చారు.ఈ కార్య క్రమాలలో గ్రామాల లోని ప్రజలు యువత, పోలీసులు తదిత రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జనార్ధన్ ఎస్ఐ , సిబ్బంది పాల్గొన్నారు.

## కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడండి

### – ఆర్థిక శాఖ మంత్రికి సిపిఎం వినతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి పంచాయతీ సర్వే నెం. 248/1సి1,248/1సీ 2 లో దాదాపు 9. 47 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూమి ప్రజల స్మశాన వాటిక, ప్రజల అవసరాలు, పశువుల తాగునీటి కోసం రెండు బోర్లు వేసుకొని వాడుకుంటున్నారని, ప్రస్తుతం ఈ భూమిలో కొంత భూమిని కొందరు అన్యాక్రాంతం చేసి పాస్ బుక్కులు చేసుకొని, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమ్మకాలు జరుపుతున్నారని,



దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, రూరల్ మండల కార్యదర్శి రామాంజనేయులు శనివారం నగరంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.



## టిడిపి యువ నాయకుడి చేయూత

### – ప్రమాదవశాత్తు గాయపడిన మహిళలకు ఆర్థిక సాయం

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతనగరంలోని 42వ డివిజన్ కు చెందిన ఓ మహిళ ప్రమాదవశాత్తు గాయపడి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని గుర్తించిన ఆ డివిజన్ కు చెందిన టిడిపి యువ నాయకుడు ఓంకార్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని ఈ సాయం చేస్తున్నామన్నారు. 42వ డివిజన్ కు చెందిన అనంతమ్మ ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడింది. ఈ ప్రమాదంలో ఆమె కాలివేళ్లను వైద్యులు తొలగించారు. విషయం తెలుసుకున్న ఓంకార్ రెడ్డి, ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. తన వంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్ఫూర్తితో ఈ ఆర్థిక సాయం అందించానని ఓంకార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకుడు తాటి మధు, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, సంజు కుమార్, ఆది, విజయ్, రాజమ్మ పాల్గొన్నారు.

## పండ్లతోటల సదస్సుకు అనంత రాముడిని ఆహ్వానించిన ఎపి రైతు సంఘం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 8న జిల్లా కేంద్రములోని జిల్లా పరిషత్ హాలు లో జరిగే రాష్ట్రస్థాయి ఉద్యాన పంటల సధస్సుకు జిల్లా పండ్లు తోటల రైతు సంఘం అధ్యక్షులు ఆనంత రాముడిని శనివారం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనంత రాముడు మాట్లాడుతూ .. పండ్ల తోటలో ఎదురవుతున్న సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, అనుభవాలు, పండ్ల తోటల ఖర్చులు, ప్రకృతి వ్యవసాయం, మార్కెటింగ్, ధరల స్థిరీకరణ, నిపుణుల మార్గదర్శకాలు ను విజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రైతు సదస్సుకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని రైతు సంఘం నాయకులకు బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఎ. కాటమయ్య, రాప్తాడు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి. రామకృష్ణ పాల్గొన్నారు.

## కార్యకర్తకు ప్రగాఢ నివాళులు : గుమ్మనూరు ఈశ్వర్



పామిడి.మేజర్ న్యూస్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు బెళగం షేక్షవలి కుమారులు బెళగం ఇమామ్ సాబ్ మరణించిన విషయం జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు శనివారం మృతుని ఇంటికి వెళ్లి ఇమామ్ సాహెబ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇమామ్ సాబ్ కుటుంబానికి ఎప్పటికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇమామ్ సాహెబ్ టిడిపి పార్టీలో సీనియర్ కార్యకర్తని, ఆయన సేవలను మరవలేమన్నారు. కావున మీ కుటుంబానికి కష్టాలు నష్టాలు సమస్యలు ఏ వచ్చినా అండగా మేము ఉంటామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ప్రభాకర్ చౌదరి శ్రీనివాస్ రెడ్డి. గౌస్ పీరా. సంజీవ చిలకల రాజగోపాల్. శివకుమార్. జనసేన పార్ట రైస్ మిల్ పాల్యం శర్మా వళి, బోయగోమాతి శంకర తదితర కూటమి నాయకులు కార్యకర్తలు శ్రేణులు పాల్గొన్నారు.

## ఏడు గ్రామాలలో రిసర్వే పూర్తి



కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలంలో 7 గ్రామాలలో రీ-సర్వే పూర్తి చేసినట్లు ఎమ్మార్వో నీలకంఠారెడ్డి శనివారం తెలిపారు పాతదేవరపల్లి మైలసముద్రం కదిరిదేవరపల్లి తిరుమలదేవరపల్లి వంగంపల్లి ఇరగంపల్లి లింగారెడ్డిపల్లిలో 418 మంది రైతులకు సంబంధించి 847ఎకరాల భూమి సమిష్టిగానే మిగిలి ఉందన్నారు తక్షణమే జాయింట్ పట్టాదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే ఈ భూములను విడగొట్టి ప్రత్యేక ఎల్పీఎం ఏర్పాటు చేస్తామన్నారు ఆన్లైన్లో దరఖాస్తు చేయడానికి ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని పేర్కొన్నారు కావున జాయింట్ పట్టాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో తెలిపారు పూర్తి వివరాలు కోసం స్థానిక వీఆర్వో గ్రామ మండల సర్వేయర్లను సంప్రదించాలని సూచించారు.

## స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న బాబు జగ్జీవన్ రామ్ దళితుల సామాజిక రాజకీయ హక్కుల సాధన కోసం, అంట రానితన నిర్మూలన కోసం కృషిచేసి దళితుల ఆశాజ్యోతి గా నిలిచారని స్థానిక బీసీ బాలిక వసతి గృహ నిర్వాహకులు సులోచన తెలిపారు. శనివారం స్థానిక బీసీ బాలికల వసతి గృహం లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ అది చిన్న వయసులో పార్లమెంటు సభ్యునిగా పదవీ బాధ్యతలు స్వీకరించి తన జీవిత కాలములో సుమారు 50 సంవత్స రాల పాటు పార్లమెం టు సభ్యునిగా విధులు నిర్వహించారని, స్వతంత్ర భారతదేశంలో 34 సంవత్సరాల పాటు ఎంపీగా సేవలందించారు. భారత ఉప ప్రధాని గా, 1971లో జరిగిన భారత్ పాక్ యుద్ధంలో రక్షణ మంత్రిగా దేశానికి సేవలు అందించారన్నారు. స్వతంత్ర పోరాట యోధుడిగా శాసనోల్లంఘన ఉద్యమం లో, క్విట్ ఇండియా ఉద్యమం లోనూ పాల్గొన్నారు. దళితుల హక్కుల సాధన కోసం కృషి చేశారన్నారు. నిబద్ధత కలిగిన పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందారని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా సమర్థ పాలనాథ క్షుడిగా దేశానికి సేవలందించి గుర్తింపు పొందారన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భం గా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని శనివారం టీడీపీ ఎస్సీ సెల్, దళిత సేవా సంఘం అధ్యక్షుడు చిన్నప్ప ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న స్వాతంత్ర సమర యోధుడు సంఘ సంస్కరణ రాజకీయవేత్త అయినా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జన్మించాడని వెనుకబడిన వర్గాల చెందిన వారు. భారత పార్లమెంట్ లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా సేవలందించారని, అంతే కాకుండా 1935లో అంటరాని వారి పై సమానత్వం కోసం ఒక సంస్థ ఏర్పాటు చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడం తో పాటు దళితుల ఆశాజ్యోతి గా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సేవా సంఘం అధ్యక్షుడు చిన్నప్ప,ఈతోడు కిష్టప్ప, చంద్రప్ప, భావన్న, నరేష్, కుల్లాయప్ప, రమణ ,ఓబులేసు, గంగాధర, శ్రీని వాసులు, రవికుమార్, లెక్చరర్ గంగన్న, నరసిం హులు, హరినాథ్, టీచర్ శివ శంకర్, రామచంద్ర, కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన హమాలీ కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** హమాలీలుగా పనిచేస్తూ మరణించిన, రిటైర్మెంట్ అయిన హమాలీ కార్మికుల కుటుంబాలకు శనివారం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో కొత్తూరు హమాలీ యూనియన్ ద్వారా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె రాజారెడ్డి ఆర్థిక సాయం అందించారు. హమాలీ పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన దూదేకుల భాషా భార్య షమీమ్ కు 70,000 రూ.,లు, తల్లి బావమ్మ కు రూ .30,000,అనారోగ్యంతో మరణించిన తలారి ముత్యాలు భార్య తలారి జయలక్ష్మి కి రూ. 1,00,000 , అనారోగ్య కారణాల రిత్యా రిటైర్మెంట్ అయిన నారాయణస్వామి కి రూ. 80,000లు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ హమాలీ కార్మికులుగా పనిచేసి మరణించిన,రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబాలకు చేదోడుగా ఏఐటియుసి నిలుస్తుందన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లేనందు వలన ఏఐటియుసి అనుబంధ యూనియన్ల నుండి కార్మికుల కుటుం బాలను ఆదుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఏఐటియుసి నిత్యం కార్మికుల సమస్యలపై పోరాటం నిర్వహించడమే కాకుండా కార్మికుల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ,నాయకులు బాబావలి, బాబు, భాషా, రామాంజనేయులు,రాము,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవనరామ్ జయంతి వేడుకలు

### – హాజరైన వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, నాయకులు



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని వై ఎస్ ఆర్ సర్కిల్ వద్ద మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవ నరామ్ జయంతి వేడుకలను శని వారం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి, అనంతరం పాలాభిషేకం చేశారు.. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ, బాబు జగ్జీవనరామ్ సేవలను ఆయన కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వక్కాలిగా సంఘం అధ్యక్షుడు రంగే గౌడు,జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జమ్మనిపల్లి నరసింహ మూర్తి, మండల కన్వీనర్ రామిరెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, సర్పంచ్ తిపన్న, ఎంపీటీసీ రామచంద్రప్ప, ముస్లిం ఐక్యవేధిక నియోజకవర్గ అధ్యక్షుడు వసీమ్ బేగ్, నాయకులు కురుబ శేషాద్రి, నాగభూషన్ రెడ్డి, సికందర్, ముస్లిం ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు జబీ ఉల్లా, హరిప్రసాద్, రంగనాథ్, మంజు, అశ్వర్థ్, శివానంద కార్యకర్తలు తదితరుల్ను పాల్గొన్నారు

## ఎంపీపీకి సన్మానం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉద్యోగ బదిలీపై విచ్చేసిన ఉపాధి హామీ సిబ్బంది ఏపీ ఓ మంజునాథ్, టిఏ లు తమ సిబ్బందితో కలిసి ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఆధ్వ ర్యంలో ఎంపీపీ రమణా రెడ్డిని కలిశారు. అనంతరం ఎంపీపీ కి పుష్పగుచ్ఛం అందజేసి దృశ్యాలవులతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు అందుబాటులో ఉండి తమ సేవలను అందించాలని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి వైపు కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది

పరిగి మేజర్ న్యూస్: అభివృద్ధి ఒకవైపు మరోవైపు సంక్షేమం సమపాళ్ళలో అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవితమ్మ అన్నారు. పరిగి మండలం 2 కోట్ల రూపాయల గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మొదటగా ఎన్ ముద్దిరెడ్డిపల్లి గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఏర్పాటు చేసిన తారు రోడ్డునూ అధికారులు నాయకులు కార్యకర్తలతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ప్రారంభించారు తిరుమదేవరపల్లి నుంచి విట్టపల్లికి కోటి రూపాయలతో సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు అనంతరం గ్రామస్తుల కోరిక మేరకు 1 కోటీ రూపాయలతో తిరుమదేవరపల్లి నుంచి హైవే వరకు రోడ్డు పనుల ఏర్పాటు చేపిస్తామని తెలిపారు అనంతరం మీడియా తో మాట్లాడుతూ ప్రజలు కలలకు ప్రతిరూపంగా వారి ఆశలు నేరవేర్చే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తూ వస్తున్నామని,ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రామీణ రహదారులను ఒక్కొక్కటిగా పూర్తిచేసుకుంటూ వస్తున్నామని ఇచ్చిన మాట కోసం రాష్ట్రంలో అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాటకు కట్టుబడి ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ వృద్దులు, వితంతువులు, వికలాంగులకు ప్రతి సారి టిడిపి



హయాంలోనే ఫింఛన్ పెంచడం జరిగింది. గతంలో ఎన్టీఆర్ మొదలుకొని ఇప్పుడు చంద్రబాబు నాయుడు వరకూ 200 నుండి 1000 నుండి 2000 వరకూ ఫింఛన్ ను పెంచిన ఘనత టిడిపికే దక్కుతుంది. 2వేల నుండి 3వేలు తీసుకుని రావడానికి ఐదేళ్ళు పట్టినప్పటికీ పూర్తిగా అమలు చేయలేక పోయారని తెలిపారు. 3 వేల నుండి 4వేలు పెంచడంతో పాటుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకూ 3 నెలలకు వెయ్యి వెయ్యి కలిపి 3 వేల రూపాయలు ఇచ్చి ఫింఛన్ పంపిణీలో చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేందేలా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందని మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, మొదటి కాంగ్రేసేయేతర భారత ఉపప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న ఆయన విగ్రహానికి ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎం రవిశంకర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యవర్గ సభ్యులు సోమశేఖర్, జిల్లా నాయకులు సుగప్ప , మాజీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ రంగస్వామి ఉన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి



తలుపుల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని బత్రేపల్లి వద్ద ప్రధాన రహదారి నందు సిపిఐ డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. మొదటి రోజు చల్లని మజ్జిగ ఏర్పాటు చేసి ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ వేసవి కాలం నందు దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చడం సంతోషమ న్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు , మండల కార్యదర్శి జిగిలి ఈశ్వరయ్య, ఎల్వి రమణ, బత్రేపల్లి వెంకట నారాయణ, చంద్ర, బత్రేపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 10న సంత వేలంపాట

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వారపు సంత హక్కులను ఒక సంవత్సరం పాటు పొందుటకై ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 10వ తేదీన సచివాలయం 1 నందు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నామని, ఆసక్తి గలవారు వేలం పాట లో పాల్గొనుటకు 5వేలు రూపాయలు దారా వత్తుగా చెల్లించి పాల్గొనాలని, ఈనెల 7 నుంచి డిపాజిట్లు స్వీకరించనున్నట్లు కార్యదర్శి నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశ దరఖాస్తులు ప్రారంభం

తనకల్లు, మేజర్ న్యూస్ :10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఏప్రిల్ 7 వ తేదీ నుండి ఇంటర్మీడియట్ లో చేరేందుకు అడ్మిషన్లు ప్రారంభమవుతున్నట్లు తనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నకేశవ ప్రసాద్ పత్రిక ప్రకట నలో తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల ఆధార్ కార్డు, హాల్ టికెట్ జిరాక్స్ కాపీ లతో అడ్మిషన్ పొందవచ్చు అన్నారు. ఫలితాలు వెల్లడించిన తర్వాత అడ్మిషన్ ఫీజు చెల్లించ వచ్చును. ఈ సంవత్సరం నుండి ప్రథమ సంవత్సర విద్యార్థులకు సిబి ఎస్ఇ సిలబస్ అమలులోకి రానుందని అలాగే ఎం. బైపీసీ లాంటి నూతన కోర్సులు ప్రారంభం కానున్నాయి. బ్రిడ్జి కోర్స్ నిర్వహించ బడును.. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రసిద్ధి పుణ్య క్షేత్రం శ్రీ పాలపాటి దీన్ని ఆంజనేయ స్వామి దేవస్థానం యందు శనివారం ఆలయ శుద్ధి, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి మొక్కుబడులు చెల్లించు కొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ఈవో రవీంద్ర రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజలు సద్వినియోగం చేసుకోండి

పామిడి. మేజర్ న్యూస్ : శ్రీ వాసవీ కళ్యాణ మండపం నందు ఈనెల 13న ఆదివారం లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ వ్యవస్థాక అద్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కే. రఘువీర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు బెంగుళూరు శంకర కంటి అసుపత్రి కంటి వైద్యనిపుణులు కంటిచూపు మందగించిన వారిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేస్తూ అవసరమైతే ఆపరేషన్లకు రెఫర్ చేసి ఆసుపత్రి వారే ప్రత్యేక బస్సుల్లో



బెంగుళూరుకు తీసుకెళ్ళి ఆపరేషన్ల అనంతరం తిరిగి వారి గమ్యస్థానా లకు చేరుస్తారని తెలియజేశారు. కంటి వైద్యశిభి రానికి హాజరయ్యే వారంతా ఆధార్ కార్డ్ జిరాక్స్, రెండు ఫోటోలు తీసుకుని రావాలని ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు బుక్కపట్నంలో సీతారామ కళ్యాణ మహోత్సవం




బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల శ్రీ వాల్మీకి మహర్షి రామాలయం లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ వాల్మీకి కమిటీ సభ్యులు తెలియజేశారు వారు మాట్లాడుతూ స్వస్తిశ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం చైత్రమాస శుక్ల నవమి ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా వాల్మీకి రామాలయంలో ఉదయం 10 గంటల నుంచి 12:00 లోపు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమానికి బుక్కపట్నం మండల ప్రజలు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలియజేశారు

## గొప్ప సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని బుక్కపట్నం మండల తాసిల్దార్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తాసిల్దార్ షాబుద్దీన్ మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు వీఆర్వోలు సురేష్ సుధాకర్ సునీల్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :స్వాతంత్ర సమర యోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, వారి అభివృద్ధి కొరకు చేసిన సేవలను కొనియాడారు. ఎంపీడీవో రఘునాథ్ గుప్త, ఆర్ ఐ లక్ష్మీదేవి, ఏఓ రామకృష్ణ, ఏపీఓ మంజునాథ్, ఈ సి సుబ్బారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పట్టాభి సీతారామ స్వామి కళ్యాణోత్సవం



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఆనుకుని ఉన్న యల్లమ్మ కొండలో 16వ శతాబ్దంలో విజయనగర రాజులు నిర్మించిన శ్రీ పట్టాభి సీతారామ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నేడు చైత్రశుద్ధ నవమిని పురస్కరించుకుని (ఆదివారం) ఉదయం 11 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించను న్నట్లు ఆలయకమిటీ అధ్యక్షులు దబ్బడి మంజునాథ తెలిపారు. ఈ సందర్భంగా కొండ కిందనుంచి శ్రీ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను కొండపై ఉన్న దేవాలయానికి తరలించి రుత్వికులతో శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులు కాంబ్లే మంజునాథ, కార్యదర్శి కాంబ్లి కిరణ్, సహాయ కార్యదర్శి అజ్జె సతీష్, కోశాధికారి పూజారి లక్ష్మణ్ణ, కార్యవర్గ సభ్యులు పారాళ శివకుమార్, గుద్దిటి లోకేష్, కె.తిప్పేస్వామి, రావుత్ రాజశేఖర్, దండు శివకుమార్, తట్టే రామకృష్ణ, దబ్బడి మధు, దబ్బడి గౌరీ శంకర్ తదితరులు కోరారు.

## ఐఎన్‌టిఎస్‌ఓ రెండవ లెవెల్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శుక్రవారం వెలువడిన ఐ ఎన్ టి ఎస్ ఓ రెండవ లెవెల్ ఫలితాలలో అనంతపురం జోన్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అత్యధికంగా గ్రాండ్ ప్రైజ్ ల క్రింద 7 లాప్ టాప్ లు కైవసం చేసుకుని రాష్ట్రస్థాయిలోనే అనంతపురం జిల్లాను అగ్రస్థాయిలో నిలిపారని శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ.. అనంతపురం జోనుకు చెందిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 28 మంది మొదటి ప్రైజ్ లు, 43 మంది విద్యార్థులు రెండవ ప్రైజులు, 43 మంది విద్యార్థులు మూడవ ప్రైజ్ ను, 39 మంది విద్యార్థులు నాలుగవ ప్రైజ్ ను, 53 మంది విద్యార్థులు 5వ ప్రైజ్ ను, 955 మంది విద్యార్థులు కాన్సోలేషన్ ప్రైజ్ ను, 1815 మంది విద్యార్థులు గోల్డ్ మెడలు, మెరిట్ సర్టిఫికెట్లను, ప్రైమరీ తరగతుల నుండి 110 మంది విద్యార్థులు స్పెషల్ ప్రైజ్ ను, 165 మంది విద్యార్థులు కాన్సోలేషన్ ప్రైస్ ను, 382 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ ను మొత్తంగా 3640 మంది విద్యార్థులు ఈ ఒలంపియాడ్ పరీక్షలలో విజయం సాధించి అనంతపురం జిల్లాలో రాష్ట్రస్థాయిలోనే అగ్రగామిగా నిలిపారని తెలియజేశారు. అత్యుత్తమమైన విద్యా బోధన, ఉన్నతమైన ఉపాధ్యాయుల పర్యవేక్షణ, తగిన శిక్షణ ఇవ్వడం వలన



ఇంతటి ఘనవిజయం సాధించారని అన్నారు. అంతేకాకుండా పాఠ్యాంశాల పరంగా విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా అవసరమైన టెక్నిక్స్ ని, షార్ట్ కట్ మెథడ్స్ ని బోధించడం, తదనుగుణంగా విద్యార్థులను ప్రిపేర్ చేయడం ఒక్క శ్రీ చైతన్య విద్యాసంస్థలకే సాధ్యమవుతుందని మరొకసారి ఈ ఫలితాలు తెలియజేశారని అన్నారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాల్గ వ, ఐదవ స్థాయి బహుమతులను గెలుపొందిన విద్యార్థులను, గ్రాండ్ ప్రైజ్ గెలుపొందిన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిం చారు. ఇంతటి ఘన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకంగా శుభాభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, సమీనా ఖాన్, తబస్సుమ్, వెంకటేష్, రాధిక, పర్వీన్ భాను, నేత్రావతి, శాంత, నారాయణస్వామి, నరేష్, మురళి, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణం, ఇర్షాద్, డీన్లు రిషిబాల, ముత్యాలన్న, చంద్రమో హన్, సత్యనారాయణ, అప్పలనాయుడు, మహేష్, చంద్రశేఖర్, సిరాజుద్దీన్, అప్పలనాయుడు, చిన్నబాబు, విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆపద సమయంలో రక్షించే శక్తి మొబైల్ యాప్ రక్షణ కవచం

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఈ మధ్య కాలంలో మహిళలకు విద్యార్థినిలకు రక్షణ కరువైనదని వారికి ఆపద సమయంలో రక్షించే విధంగా ఈ శక్తి మొబైల్ యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మహిళలకు అన్ని సమయాల్లో లోనూ రక్షణ లేదని, ఈ అంశము పైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించి అమలు చేస్తున్న ఈ శక్తి మొబైల్ యాప్ ను ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారని చెప్పారు. మహిళలకు ఆపద సమయంలో మహిళలకు ఈ యాప్ కుటుంబం సభ్యులుగా ఎంతో గాను వారికి సహాయపడుతుందన్నారు. ఒక వేళ ఆపద వేలలో శక్తి యాప్ లోని ఎస్ ఓ ఎస్ బటన్ ను ప్రెస్ చేసినట్లయితే క్షణాల్లో పోలీసు బృందం వారు మీరున్న ప్రాంతానికి చేరుకొని మీకు రక్షణ కల్పిస్తుందని తెలిపారు. మహిళల భద్రతకు పోలీసుల సేవలను సులువుగా పొందేందుకు వారికి అవసరమైన రక్షణ చట్టాలను పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్లు మొబైల్ యాప్ నుండి ఫిర్యాదు చేసే అవకాశం మరియు వివరాలను మరియు ఫ్యామిలీ కౌన్సిలింగ్, వాట్సాప్



సేవలను, శక్తి మొబైల్ యాప్ లో చేసి శక్తి యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే మొబైల్ యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకుంటే వారు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకునే వరకు వారి ప్రయాణంపై పోలీస్ శాఖ నిఘా ఉంటుందని అన్నారు. ఆపద సమయంలో సదరు మహిళలు పోలీసులకు సమాచారాన్ని అందించి లేని పరిస్థితుల్లో కూడా ఈ మొబైల్ యాప్ పని చేస్తుందని తెలిపారు, అటువంటి సమయాల్లో కేవలం మొబైల్ ఫోను గాలిలోన షేక్ చేసినట్లయితే వారు ఉన్న లొకేషన్ ను కేవలం 10 సెకండ్లలో ఆడియో వీడియోలు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్కు చేరుతాయని తద్వారా పోలీసులు సకాలంలో స్పందించి కారకులైన వ్యక్తులపై చర్యలు చేపట్టి వారికి రక్షణ గా నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. కావున ప్రతి మహిళలు మరియు విద్యార్థినిలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శక్తి మొబైల్ యాప్ మీ సెల్ఫోన్ నందు డౌన్లోడ్ చేసుకోవచ్చు అని సిఐ వెంకటరమణ మరియు ఎసై నాగ మధు తెలిపారు.

## ఏవో రాంప్రసాద్ పై చర్యలు తీసుకోవాలి

### - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో ఏవోగా పనిచేస్తున్న రాంప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా డిసిహెచ్ఎస్ విచారణ కమిటీ అధికారి డా మజీదా కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుంతకల్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ ఏవోగా పనిచేస్తున్న రాంప్రసాద్ మహిళా సిబ్బందిని లైంగిక వేధింపులకు వికృతి చేష్టలకు, కింది స్థాయి సిబ్బందిని బూతులతో తిట్టడం, అవినీతి అక్రమాలకు పాల్పడడం తదితర విషయాల మీద మా పార్టీ అనేకసార్లు రాంప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని పలు అధికారులను కోరామని, కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటివరకు రెండు సార్లు విచారణ చేపట్టిన క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా మరల మూడోసారి విచారణ చేపట్టడం అంటే వాస్తవాలను నిర్వీర్యం చేసి ఏవో రాంప్రసాద్ ను కాపాడడానికి అధికార పార్టీ నాయకుల మెప్పు పొందడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ నియోజవర్గం కార్యదర్శి ఆశాబి, పట్టణ కార్యదర్శి మాబూనీ, ఐఎఫ్టియు నాయకులు నారాయణ, రామ్ దాస్, విశ్వనాథ్ , జానయ్య తదితరులు పాల్గొన్నారు.



## డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దాం

### ప్రజా సంఘాల నాయకులు

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ డా బాబు జగ్జీవన్ రామ్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దామని ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బెంజిమెన్, భారత సేవారత్న జాతీయ అవార్డు గ్రహీత ఎం. పి మల్లికార్జున, విశ్రాంత ఆరోగ్య విస్తరణ అధికారి హాజీ పట్టా ఖాజా పీరా, చాబాల సర్పంచ్ జగదీష్ తెలిపారు. శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భారత ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహనీయుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని మనందరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. నిమ్న వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని, అగ్రకులాల అహంభావాన్ని ధిక్కరించిన ధీరోదాత్తుడని, ఆ చంచలమైన ఆత్మవిశ్వాసంతో అంచెం చలుగా ఎదిగి భారత ఉప ప్రధానిగా ఉన్నత స్థానాన్ని చేరుకొని దేశానికి తన వంతు సేవలు అందించారని కీర్తించారు. స్వాతంత్ర సమరయో ధుడిగా పేరు తెచ్చుకొని తన జీవితమంతా బడుగు బలహీన వర్గాల బాగు కోసం తపించారని గుర్తు చేశారు. ఐదు దశాబ్దాల పాటు ఓటమి ఎరుగని నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి విరుపాక్షి, వైకాపా నాయకులు నల్లబోతుల రాజు, శాంత వర్ధన్, హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, ప్యాపిలి కృష్ణ, భీమా, గంజికుంట రామాంజనేయులు, చాబాల సుధాకర్, గుల్య పాలెం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి... దివంగత డా జగ్జీవన్ రామ్

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనుగ రాజు,తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి, ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి సురేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక గడియార స్తంభం వద్ద స్వర్గీయ డా. బాబు జగ్జీవన్ రామ్ శిలా విగ్రహం వద్ద మహనీయుని 118వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. దళిత బాంధవులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అణగారిన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. భారత స్వాతంత్ర ఉద్యమకారుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయ స్ఫూర్తిని భావితరాలకు అందించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దళిత ప్రతినిధులు మాట్లాడుతూ భారత పార్లమెంటులో నాలుగు దశాబ్దాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉప ప్రధానిగా దేశానికి తన వంతు సేవలందించినట్లు కొనియాడారు. 1935లో సమానత్వం కోసం ఆలిండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించినట్లు తెలిపారు. గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. మహనీయుని ఆశయ సాధనకు మనందరం కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామాంజనేయులు, దళిత సంఘం నాయకులు ఓబులేసు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లప్ప, భీమ్ రావ్ కమిటీ అధ్యక్షులు ఎంకె మల్లికార్జున, తెదేపా ఎస్సీ విభాగం నాయకులు పెద్దన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.